POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 7

వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

15 ఫిబ్రవరి 2018, 28 జమాది ఉల్ అవ్వల్ 1439 హి.ఖ, 15 తబ్లీఘ్ 1397, హి. శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుగ్రహం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

మా హితబోధనల సారాంశమంతయు కేవలం మూడు విషయాలపైనే ఆధారపడి ఉన్నది.....

ఈ మూడు నిబంధనలను మన జమాఅత్ వారు పాటించాలి. ఇందులో అత్యున్నత ఉదాహరణను చూపాలి.

**ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం**

మా హితబోధనల సారాంశమంతయు కేవలం మూడు విషయాలపైనే ఆధారపడి ఉన్నది. **మొదటిది:** దేవుని హక్కులను గుర్తు చేసుకుంటూ అతని ఆరాధనలలో, అతని విధేయతలో ఉండడం. అతని వైభవమును హృదయములో స్థిరపర్చుకోవాలి. అందరికన్న ఎక్కువగా అతనిని ప్రేమించవలెను. అతనికి భయపడుచూ తమ మానసిక కోరికలన్నింటిని వదిలివేయాలి. కేవలం అతడినొక్కడినే అతడే ఏకేశ్వరుడు, అతనికి సాటి మరెవ్వరు లేరని భావించాలి. అతని కోసమే పరిశుద్ధ జీవితమును అలవర్చుకోవలెను, ఏ మానవునికి, ఏ జీవమునకు అతనికి సమానమయ్యే స్థాయిని కల్పించకూడదు. అంతేగాకుండా అతడే ఆత్మలను, శరీరాలను సృష్టించు వాడని, అధికారిమని ఖచ్చితముగా నమ్మవలెను. **రెండవది:** మానవులందరి పట్ల సానుభూతి చూపించాలి. సాధ్యమైనంత వరకు అందరికి మంచి చేయుటకు ప్రయత్నించవలెను. లేదా మంచి చేయాలనే ఆకాంక్షను కల్గి ఉండాలి. **మూడవది:** అల్లాహ్ తాలా ఏ ప్రభుత్వం ఆధీనములో మనకు జీవనం కల్పించినాడో, ఆ ప్రభుత్వము ................ మన ధన, మాన, ప్రాణాలను కాపాడుతున్నందున దాని శ్రేయస్సుకు పాటుపడాలి. ఆ ప్రభుత్వమును ఇబ్బందులకు గురి చేయు ఎలాంటి పనులలో పాల్గొనరాదు. ఈ మూడు నిబంధనలను మన జమాఅత్ వారు పాటించాలి. ఇందులో అత్యున్నత ఉదాహరణను చూపాలి.

**(కితాబుల్ బరియ్యా, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 14)**

**(123వ జల్సా సాలాన ఖాదియాన్ యొక్క సంక్షిప్త నివేదిక. (ప్రారంభరీత్యా 126వ జల్సా)**

## అహ్మదియ్యా కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రదముగా 123వ వార్షిక జల్సా నిర్వాహణ.

**ముస్లిం టెలివిజన్ ఆఫ్ అహ్మదియ్యా ద్వారా జల్సాలో పాల్గొన్న వారిని ఉద్దేశించి జల్సా ముగింపు కార్యక్రమములో ప్రత్యక్ష ప్రసారంలో సయద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం.**

**+ 44 దేశాల ప్రతినిధులు, 20,48 మంది అహ్మదీయ సభ్యులు జల్సాలో పాల్గొనడం.**

**తహజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాఆన్ బోధనలు, దైవనామ స్మరణలతో, ఉలమాల ఉపన్యాసాలతో అలరించిన వాతావరణం.**

(గత సంచిక తరువాత)

జమాఅత్ సాంప్రదాయము ప్రకారం ఒక సురక్షితమైన పెట్టెలో ఖుద్దాముల్ అహ్మదియ్యా సంరక్షణలో అహ్మదియ్యా జెండాను జల్సా ప్రాంగణములోకి తీసుకురావడం జరిగింది. గౌ॥ హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్ గారు, నాజిర్ నష్ర్ వ ఇషాఅత్ ఖాదియాన్, గౌ॥ వసీం అహ్మద్ సిద్దీఖ్‌గారు, నాజిర్ బైతుల్ మాల్ ఆమద్, గౌ॥ నసీం ఖాన్ గారు, వకీలుత్తబ్షీర్, గౌ॥ మౌలాన ఇనాయతుల్లాహ్ గారు, ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ తాలీముల్ ఖుర్ఆన్ వఖ్ఫే ఆర్జి ఖాదియాన్, గౌ॥ జైనొద్దీన్ హామిద్ గారు, సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్, గౌ॥ కే తారిఖ్ అహ్మద్ గారు, సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యా భారత్ కూడ జెండాను తీసుకవచ్చు వారిలో పాల్గొనిరి.

ఉదయం 10గం॥ 8 నిమిషాలకు గౌ॥ మౌలాన జలాలొద్దీన్ నయ్యర్ గారు, సదర్ సదర్ అంజుమన్ అహ్మదియ్యా ఖాదియాన్ అహ్మదియ్యా జెండాను ఎగరవేసి, దుఆ చేయించిరి. జెండా ఎగరవేయుచున్న సమయంలో వేదిక నుండి మైక్ ద్వారా “ రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అంత సమీఉల్ అలీమ్ వ తుబ్ అలైనా ఇన్నక అంత త్తవ్వాబుర్రహీం” అని ఎలుగెత్తి దుఆలు చదువసాగిరి. జల్సా ప్రాంగణంలో కూర్చున్న అతిథులు కూడ ఈ దుఆలను ఎంతో శ్రద్ధతో, భక్తితో పఠించిరి.

గౌ॥ మౌలాన జలాలొద్దీన్ నయ్యార్, సదర్ సదర్ అంజుమన్ అహ్మదియ్యా ఖాదియాన్ గారి అధ్యక్షతలో మొదటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం పవిత్ర ఖుర్ఆన్ పఠనముతో ప్రారంభము కాగా, గౌ॥ ముర్షిద్ అహ్మద్ డార్ గారు, మురబ్బి సిల్‌సిలా ఇస్లాహ్ వ ఇర్షాద్ తాలిముల్ ఖుర్ఆన్ ఎంతో చక్కని స్వరంతో అన్నమల్ అధ్యాయపు 61 నుండి 65 వరకు గల సూక్తులను పఠించి, అనువాదమును వినిపించిరి.

ఆ తరువాత గౌ॥ సభా అధ్యక్షుల వారు ప్రారంభోత్సవ కార్యక్రమములో సభికులను ఉద్దేశించి ఇలా ప్రసంగించిరి. మీరు కేవలం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పిలుపుకు లబ్బేయిక్ అని సమాధానమిస్తూ కేవలం దైవ ప్రీతి కొరకు ఈ జల్సాలో పాల్గొన్నారు, కావున నేను మీ అందరికి అభినందనలు తెల్పుచున్నాను. మరల వారు జల్సా యొక్క ఉద్దేశమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి విశ్వాస భరితమైన ఉపదేశములను చదువి వినిపించిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి: ఈ జల్సాను మానవ నిర్వాహణ జల్సాలుగా భావించకుము. ఈ జల్సా సత్యమునకు ప్రత్యేక సహాయమును అందించుటకు, ఇస్లాం కలిమను వ్యాపింప జేయుటకు పునాది వంటిది. ఈ పరంపర యొక్క శంకుస్థాపన రాయిని స్వయముగా అల్లాహ్ తాలా తన హస్తముల ద్వారా స్థిరింపజేసెను.

( 9 వ పేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:- (5వ భాగం)

**వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.**
వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**
(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

(గత సంచిక తరువాత)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఘటణ కూడ చాలా వింతతో కూడిన విశ్వాసభరితముగా ఉన్నది. ఇది వారి స్వచ్ఛమైన మనోభావానికి పూర్తిగా అద్దం పడుతుంది. ఒకసారి వారు అనారోగ్యమునకు గురి అయ్యిరి. అయినా కూడ వారికి చెప కూర తినాలనే కోరిక అమితముగా కలుగసాగెను. అతి కష్టము మీద ప్రజలు ఒక చెపను పట్టుకొచ్చిరి. వండి వారి ముందు పెట్టిరి. వారు ఒక్క ముక్క కూడ నోటిలో పెట్టక ముదే ఒక యాచకుడు తలుపును తట్టి యాచించసాగెను. వారు వెంటనే చెప కూర మొత్తమును అతనికి ఇచ్చివేసిరి. మీరు చెపల కూర తినండి, ఆ యాచకుడికి మేము డబ్బులు ఇచ్చెదము తద్వారా అతడు తన అవసరములను తీర్చుకొనును అని ప్రజలు వారికి నచ్చజెప్పిరి. అందుకు హజ్రత్ ఉమర్ ప్రస్తుతం ఈ చెపల కూరయే నాకు అన్నింటికన్న ప్రియమైనది. ఇష్టమైనది. కావున దీనినే నేను దాన రూపములలో ఇవ్వాలని నిర్ణయించుకున్నానని సమాధానం ఇచ్చిరి.

**(హులతుల్ అవ్‌లియా, సంపుటి 1, పుట 297)**

హజ్రత్ సల్మాన్ ఫార్సి (ర) మదాయిన్‌కు గవర్నర్‌గా నియమించబడిరి. వారికి కోశగారము నుండి ఐదువేల దిర్‌హమ్‌లు చెల్లించేవారు. వారికి ఆ డబ్బు చెల్లించిన వెంటనే వారు ఆ డబ్బును దైవ మార్గములో ఖర్చు చేసేవారు. ఆపై చాపలు, విసన కర్రలు అల్లి వాటిని విక్రయించి జీవనం కొనసాగించేవారు.

**(అల్ ఇస్తియాబు సంపుటి 2, పుట 572)**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (ర) ఇట్లనిరి: నేను హజ్రత్ ఆయిషా (ర) మరియు హజ్రత్ అస్మా (ర) లను మించిన దానధర్మములు చేయువారిని ఎవరిని చూడలేదు. వారు దానధర్మాలు చేయు విధానం భిన్నముగా ఉండేది. హజ్రత్ ఆయిషా (ర) కొద్ది కొద్దిగా ధనమును ప్రోగు చేసి ఒకేసారి ఆ ధనమును పంచిపెట్టేవారు. కాని హజ్రత్ అస్మా (ర) ఏ వస్తువును కూడ వారు తమ వద్ద నిల్వ చేసుకునేవారు కాదు.

**(అల్ అదబుల్ ముఫ్రద్ బాబ్ అస్సఖావత్)**

ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు దైవ మార్గములో త్యాగాలు చేయమని హితబోధ చేసిరి. ఆ తరువాత వారు ఇంటికి చేరుకోవడానికి ముందే హజ్రత్ ఇబ్నే మసుఊద్ (ర) గారి శ్రీమతి హుజూర్ (స) వద్దకు చేరుకొని తన వద్ద గల ఖరీదైన ఆభరణములన్నింటిని దైవమార్గములో అంకితం చేసిరి.

**(సహీ బుఖారి, కితాబు జకాత్)**

ఈ కొన్ని ఉదాహరణలు మీ ముందు ప్రస్తావించాను. వాస్తవమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర దృక్పథం అనుచరులను ఎంతగా ప్రభావిత మొనర్చినదనగా, వారందరు తమలో తాము మైమరిచిపోయిరి.

వారందరు దైవ మార్గములో అర్పించుకోవడం, దైవ మార్గములో ఖర్చు చేయడం వంటి వాటిని ఆచరించి చూపిన విధానాలకు ఉదాహరణలు ఎక్కడా లభించవు.

**నేటి కాలములో అట్టి ఉదాహరణలు:-**

నేటి ఈ చివరి యుగంలో అది కూడ హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ, స్వచ్ఛమైన అభిమానం గల దాసుని శుభప్రదమైన యుగంగా చెప్పుకోబడుచున్న ఈ యుగంలో, అల్లాహ్ తాలా మనకు జన్మనిచ్చిన ఈ యుగములో, కొన్ని లక్షల మంది ఈ యుగం కోసం ఎదురు చూస్తు ప్రాణాలు విడిచిన ఈ యుగమును చూసు భాగ్యమును మనము పొందినాము. హజ్రత్ మసీహ్ ఉజ్జమాన్, ఈ యుగపు మహ్దీ అనుచరులు కూడ ఇస్లాం మొదటి శకపు అనుచరుల అడుగు జాడలో నడుస్తూ ఎంతటి అంకిత భావాన్ని చూపినారనగా, వారి ప్రియతమ నాయకుడు వారి జీవితములోనే వారికి ఈ శభవార్తను అందించిరి.

**ముబారక్ వో జో అబ్ ఈమాన్ లాయా,**
**సహబాసే మిలా జబ్ ముజ్ కో పాయా.**

అనగా నేటి కాలములో విశ్వాసమును తీసుకవచ్చిన వారు ఎంతో అదృష్టవంతులు. వారు నన్ను పొందడం వలన అనచరుల స్థాయికి చేరుకొనిరి.

ఈ అనుచరుల మరియు వారి అనుయాయుల జీవన కాలము ఎంతో దూరమునకు చెందినది కాదు. ఆ అదృష్టవంతులలో కొందరిని చూసే భాగ్యము కూడ మనలో కొందరికి దక్కి ఉంటుంది. మరి కొందరు అనుయాయులు నేటికి మన మధ్యలోనే ఉన్నారు. వారు కూడ అనుచరుల వలే తమ జీవనంను మలచుకొనిరి. ఇస్లాం అంకిత భావం గల వీరు, ఆపై త్యాగపు మైదానంలో ఎలాంటి త్యాగాలను చేసి కాంతి ప్రదమైన స్థూపాన్ని నిర్మించారో చూద్దం రండి!.

దైవ మార్గములో ఖర్చు చేయడం ఒక గొప్ప విషయం. కాని అలా చేసి చూపుతూ అమితమైన అంకిత భావములో, త్యాగములో పోటి పడుచూ ముందు వరసలో నిలువాలనే కుతుహలంతో త్యాగాలు చేయడం వారి త్యాగానికి మెరుపులు దిద్దినట్లు అవుతుంది. ఇది పూర్తిగా ఆరంభకాలపు ఘటణ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఒక ప్రకటనను ప్రచురింప జేయుటకు 60 రూపాయలు కావలసి వచ్చెను. వారు (అ) హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ (ర) కపూర్తల గారితో అవసరాన్ని తెలియజేస్తూ ఇంత త్వరలో ఈ అవసరాన్ని పూర్తి చేయు శక్తి మీ కపూర్తల జమాఅత్‌కు ఉన్నదా? అని ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ మున్షి (ర) గారు ఉన్నదని సమాధానం ఇచ్చి, వెంటనే తమ ఇంటికి వెళ్ళి తమ శ్రీమతి అనుమతితో ఆమె బంగారు ఆభరణమును విక్రయించి ఆదేశించిన డబ్బును వారు (ర) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సేవలో అందించిరి. కొన్ని రోజుల తరువాత మున్షి అరోడే ఖాన్ (ర) గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలుసుకొనుటకు ఖాదియాన్ వచ్చిరి. ఆ సమయంలో మీరు అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం చేసినందకు మీ జమాఅత్ సభ్యులందరికి కృతజ్ఞతలు అని హుజూర్ (అ) వారికి తెల్పిరి. తద్వారా మున్షి జఫర్ అహ్మద్ గారు ఇంత వరకు ఈ విషయాన్ని జమాఅత్ సభ్యులకు తెలియపర్చలేదనే రహస్యం బహిర్గతమైనది. ఎంతటి అంకిత భావం, ఎంతటి స్వచ్ఛత ఈ సంఘటనలో మనకు కనిపిస్తుంది.

ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. హజ్రత్ మున్షి ఆరోడే ఖాన్ (ర) గారికి దైవ మార్గములో ఖర్చు చేయు ఇంతటి అరుదైన అవకాశమును కొల్పోయేటట్లు చేసినందుకు చాలా కాలం వరకు హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ ఖాన్ (ర) గారిని ఈర్షించుకోసాగిరి. పుణ్యమంతయు ఒక్కడే పొందినాడు, అందులో మమ్ము ఎందుకు భాగసామ్ములను చేయలేదు అనునది వారి ఈర్షకు కారణం.

**(అస్సహాబే అహ్మద్ సంపుటి 6, పుట 72)**

హజ్రత్ అబుబాకర్ మరియు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అనుహుమాల కథనములను మీరు ఇప్పుడే (గత సంచికలో) చదివినారు. ఆ కథనాలతో నేటి ఈ కాలములో హజ్రత్ మియాc షాది ఖాన్ గారు గుర్తుకు వస్తున్నారు. వీరు సయాల్కోట్‌లో వంటచెరుకు అమ్ముకొని జీవనం గడిపేవారు. ఎంతో పటిష్ట విశ్వాసులు. నిరుపేద అయినను, విశాల హృదయం గలవారు. వీరి అంకిత భావం ఎలా ఉండెననగా, ఒకసారి వారు తమ ఇంటి సామానులను విక్రయించి, ముందుగా 150 రూపాయలను ఆ తరువాత 200 ల రూపాయలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి పంపించిరి. ఆ కాలము దృష్ట్యా ఇది ఎంతో గొప్ప త్యాగం. ఒక సమావేశంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంతోషంను వ్యక్త పరుస్తూ వారిని గూర్చి ఇలా తెల్పిరి. మియాc షాది ఖాన్ తన సర్వస్వంను అర్పించెను. “ వాస్తవానికి వారు హజ్రత్ అబుబాకర్ రజియల్లాహ్ అనుహ్ చేసిన త్యాగాన్ని చేసి చూపిరి.”

**(మజ్‌ముఅ ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 315).**

మియాc షాదిఖాన్ గారు ఈ విషయమును ఆలకించి నేరుగా ఇంటికి వెళ్ళిరి, నలువైపుల ఇంటిని పరీక్షించి చూసిరి. గృహము మొత్తము ఖాళిగా కనిపించింది. కేవలం కొన్ని మంచాలు మాత్రమే కనిపించాయి. , వెంటనే వాటిని కూడ విక్రయించి వచ్చిన ధనమును హుజూర్ పాదాల చెంతకు చేర్చి హుజూర్ (అ) గారి నోటి నుండి వెల్లిన ఒక్కొక్క పదమును పూర్తి చేసి చూపిరి.

**(రాబోవు సంచికలో)**

# జుమా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దివ్యశక్తి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వంటి దివ్యశక్తి ప్రపంచములోని మరే ఇతర ప్రవక్తకు లభించలేదనునదే నా అభిమతం. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతమైన ఆకర్షణ శక్తియే ఇస్లాం ప్రగతికి మూలముగా నిలిచింది. వారి ప్రవచనములలో గల ప్రభావము వలన వినేవారు సత్వరమే ముగ్ధులయ్యేవారు." మరల ఇట్లనిరి: " వారు ఆకర్షించి వారిని పవిత్రులుగా మార్చిరి."

అనుచరుల గొప్పదనమును తెలుపుచు ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. لَا تُلْهِيهِمْ تِجَارَةٌ وَّلَا بَيْعٌ عَنْ ذِكْرِ اللّٰهِ (అన్నూర్:38). (అనగా వారిని ఏ వ్యాపారము, క్రయ విక్రయాలు అల్లాహ్ జపము నుండి మైమరిపించవని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా తెలిపెను.) దీనిని వివరించుచు వారిట్లనిరి. "వారు గొప్ప గొప్ప మార్పులు ఏర్పరచు కున్నరనుటకు ఈ ఒక్క సూక్తియే సరిపోవును. వారికి ఉదాహరణలు ఎక్కడా అన్వేషించినా కూడ కనిపించవని ఆంగ్లేయిలు కూడ ఏకభవిస్తున్నారు.

అల్లాహ్‌తో రాజీ పడిన గౌరవనీయ అనుచరులు అల్లాహ్ తఆలాతో ఎటువంటి నిజమైన, ప్రేమపూర్వక సంబంధము ఏర్పచుకొనిరనగా అల్లాహ్ జపమును మరచిపోవుట లేదా ఏదైనా త్యాగము చేయుటకు వెనుకాడెదరనే ప్రశ్నే ఉత్పన్నము కాదు. అనుచరుల చాలా ఉదాహరణలు గలవు.

హజ్రత్ అలి(ర) వారి జనాజ నమాజ్ చదువించారు. ఆ సమయంలో వారు (ర) వీరిని గూర్చి చరిత్రలో లిఖించబడు పదాలు పలికిరి. వారి ఆ పదాలతోనే హజ్రత్ ఖబాబ్ (ర) స్థాయిని అంచనా వేసుకోవచ్చును. వారిట్లనిరి: అల్లాహ్ తాలా ఖబాబ్‌పై దయ చూపు గాకా!, వారు ఎంతో ఇష్టముతో, అభిమానంతో ఇస్లాంను స్వీకరించిరి. ఆ తరువాత వలస వెళ్ళే భాగ్యమును పొందినారు. వారు గడిపిన జీవితం ఒక సైనికుని జీవితం వలె ఉండెను. వారు ఎన్నో కష్టాలను ఎదుర్కొనిరి. ఎంతో సహనమును, ఓర్పును, పటిష్టతను ప్రదర్శించిరి.

మరోక అనుచరుడు సయీద్ బిన్ జైద్ ఉండేవారు. వీరు హజ్రత్ ఉమర్ (ర) బావ గారు. వీరు ఇస్లాంను స్వీకరించారనే విషయమును తెలుసుకున్న హజ్రత్ ఉమరన (ర) వీరిపై చెయ్యి ఎత్తగా వారి సోదరి అడ్డు నిలిచెను. అందుకు వారు గాయపడిరి. ఆ సంఘటన హజ్రత్ ఉమర్ (ర) ను ఎంతగా ప్రభావితం చేసిందనగా వారు ఇస్లాం స్వీకరించుటకు ప్రేరేపించింది.

వారు మరో హదీసు కూడ తెలిపిరి. అన్నిటికంటే పెద్ద వడ్డీ అనగా నిషేధిత వస్తువు ఒక ముస్లిం గౌరవముపై అక్రమంగా దాడి చేయుటయే.నేడు దీనినే ముస్లిములు మరిచిపోయారు. ముస్లిములు తమ స్వార్థముల కొరకు ముస్లిముల గౌరవముపై దాడి చేయుచున్నట్లు మనము చూడవచ్చును.

ప్రతి అనుచరుడు విభిన్న దృక్పథము కలిగియుండిరి. ఒక సందర్భమున హజ్రత్ ఉమర్ రజి. హజ్రత్ సుహైబ్‌తో ఇట్లనిరి. నీవు తరచుగా ప్రజలకు అన్నదానం చేస్తుంటావు. ఇందులో వృధా అవుతుందోననే ఆందోళన నాకు కలుగుతుంది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశము ప్రకారమే నేనీ అన్నదానం చేయుచున్నాని హజ్రత్ సుహైబ్ అనిరి. ప్రజలకు అన్నదానం చేసేవారు, సలాం ఆచారమును పాటించేవారు మీలో ఉత్తములని వారు (సల్లం) అనిరి. నేను ఈ ఉపదేశమును బాగా గుర్తుంచుకున్నాను, పవిత్ర సంపాదనను తప్ప నేను మరేమి వినియోగించను. వృధా చేయను.

చూడండి ప్రపంచము అంతమవును. కాని దాని అభిరుచులు అల్లాహ్ కోసం ప్రపంచమును వీడిన వారికే లభించును. ఈ కారణం వలనే " వారు అల్లాహ్ తాలా కోసం ప్రపంచమును వదిలినప్పుడు, వారికి అల్లాహ్ తాలా అధికముగా అనుగ్రహించెను.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 12 జనవరి 2018 (12 తబ్లిఘ్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దివ్యశక్తి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వంటి దివ్యశక్తి ప్రపంచములోని మరే ఇతర ప్రవక్తకు లభించలేదనునదే నా అభిమతం. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతమైన ఆకర్షణ శక్తియే ఇస్లాం ప్రగతికి మూలముగా నిలిచింది. వారి ప్రవచనములలో గల ప్రభావము వలన వినేవారు సత్వరమే ముగ్ధులయ్యేవారు." మరల ఇట్లనిరి: " వారు ఆకర్షించి వారిని పవిత్రులుగా మార్చిరి."

తమ అనుచరులలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎటువంటి మార్పులు కల్పించారో తెలుపుచు వారిట్లనిరి. "అనుచరులను చూచినచో వారిలో అబద్ధమాడు వారెవరు కనిపించరు. అరబ్ దేశ ఆరంభ స్థితిని గమనించినచో వారు పాతాళములో పడియుండిరని కనిపించును. విగ్రాహారధనలో నిమగ్నమైయుండిరి. అనాథల ధనము ఆరగించుటలో, నిర్భయంగా, నిరాటంకంగా అన్ని రకాల పాపములను చేసేవారు. బందిపోటు దొంగల వలె జీవితము గడిపేవారు. సంక్షిప్తముగా చెప్పదలిచనచో శరీరము మొత్తం మలినములో మునిగిపోయెను." (కాని వారు ఇతర జాతులలో కనీ వినీ ఎరుగని రీతిలో వారిని సంస్కరించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన ఈ ఒక్క అద్భుతమును గూర్చి తెల్పుచు మరల ఇట్లనిరి:) "ప్రపంచ కన్నులను తెరపించుటకు ఈ అద్భుత మొక్కటే చాలు."

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. "ఒక్కరిని చక్కదిద్దుట ఎంతో కష్టమగును." (ఎంతో కష్టముగా ఒక్కరిని చక్కదిద్దడం జరుగుతుంది.) "కాని ఇక్కడ ఒక జాతి సిద్ధము చేయబడెను. వారు ఎంచుకున్న సత్యము కొరకు మేకలు, గొర్రెల వలే ప్రాణాలనర్పించి తమ విశ్వాసము, వినయ ఉదాహరణను చూపినారు. వాస్తవానికి వారు భూమండల వాసులుగా కాకుండా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధన, మార్గదర్శనము, ప్రభావిత ఉపదేశము వలన ఆధ్యాత్మికులైరి. దివ్య గుణములు వారిలో ఏర్పడినవి.......... ఇస్లాం ఈ ఆదర్శమును మనము ప్రపంచమునకు చూపిస్తాము." మరల వారిట్లనిరి: " ఈ ఇస్లాం, మార్గదర్శనము వల్లనే భవిష్యవాణి రూపంలో అల్లాహ్ తఆలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు "ముహమ్మద్" అని పెట్టెను. తద్వారా ప్రపంచములో వారు ప్రశంసించబడిరి. ఎందుకనగా వారు ప్రపంచమును శాంతి, సంధి, సద్గుణములు, పుణ్యముతో పూరించిరి."

(మల్ఫూజాత్ సంపుటి3, పుట 84-86, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాడ్)

మూర్ఖత్వపు, చెల్లాచెదిరిన, మలినములో కూరుకపోయిన జాతిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విజ్ఞానవంతులుగా, దైవజనులుగా మార్చినారని న్యాయ బద్ధతతో చూసువారు నేడు కూడ అంగీకరించుటను మనము చూస్తుంటాము.

కొన్ని సంవత్సరాల క్రితం ఒక యూద పరిశీలకుడు నన్ను కలుసుకొనుటకు వచ్చి ఇట్లు తెలిపెను. మస్జిద్ అఖ్సాలో ప్రవేశించుటకు అనుమతి లేకున్నను నేను దానిని సందర్శించి వచ్చాను. వారు సందర్శించిన విధానము ను ఎంతో వివరముగా తెల్పిరి. అక్కడ సందర్శకులకు చూపించే వ్యక్తికి నేను ముసల్మానుడిని కాను అని ఎన్నో సార్లు అనుమానం వచ్చినది. కాని నేను ప్రతి సారి ముసల్మానుడినే అని భావించే విధముగా సంభాషించేవాడిని. చివరికి ఆ వ్యక్తికి పూర్తి నమ్మకం కల్గించుటకు నేను కలిమ لا اله الا الله محمد رسول الله ను కూడ చదువి వినిపించాను. మొత్తానికి నేను మస్జిద్‌ను పూర్తిగా సందర్శించిన తరువాత ఆ వ్యక్తి నాతో నీవు నన్ను నమ్మించుటకు కలిమను చదువినావు, మస్జిద్‌ను పూర్తిగా సందర్శించినావు, కాని నీవు ముసల్మానువా? కాదా? వాస్తవమును తెల్పుమని అడిగెను. అందుకు నేను నీవు సత్యాన్ని గ్రహించావు. వాస్తవానికి నేను ముసల్మానుడిని కాను. నేనొక యూదుడిని. కలిమను చదువే విషయానికి వచ్చినచో నేను لا اله الا الله ను పూర్తిగా నమ్ముతాను. అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేదు. అంతేగాకా నేను పలికినట్లుగా محمد رسول الله తో కూడ ఏకీభవించెదను. ఎందుకనగా ఆనాటి కాలములో అరబ్‌ల పరిస్థితి ఎలా ఉండెనో అరబ్‌ల చరిత్రను గూర్చిన అవగాహన నాకు గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వం అరబ్‌ల దుస్థితిని చూసినచో కేవలం అవతారులే వారి పరిస్థితిని మార్చగలరని తెలుస్తుంది. ఏ ప్రాపంచిక నాయకుడు, రాజకీయ వేత్త ఆ పరిస్థితులను మార్చలేడు. అందుకే నేను ముహమ్మద్ ప్రవక్తను విశ్వసించినను, విశ్వసించకున్నను వారు ఒక దేవుని అవతారపురుషుడనే విషయాన్ని నేను ఖచ్చితముగా నమ్ముతాను. మొత్తానికి అతడు ప్రాపంచికుడైనప్పటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సృష్టించిన విప్లవమును సమర్ధించెను.

కావున నేడు కూడ ఒకవేళ ఎవరైన న్యాయబద్ధతతో చూసినచో అనుచరులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దివ్యశక్తి ద్వారా ఏర్పడిన మార్పులను చూసి నిజముగా హుజూర్ (స) దేవుని అవతారులే అని స్వీకరించకుండా ఉండలేరు. అనుచరులను గూర్చి, వారి స్థాయిని గూర్చి, వారిలో ఏర్పడిన అసాధారణ మార్పులను గూర్చి తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒకచోట ఇట్లు తెల్పిరి: "అనుచరులను చూడండి, వాస్తవానికి అనుచరుల ఉదాహరణలు సమస్త సందేశహరుల వలె గలవు. అల్లాహ్‌కు ఆచరణే ఇష్టమున్నది. మేకల వలె వారు తమ ప్రాణాలు సమర్పించిరి. ఆదమ్ అలైహిస్సలాం నుండి కొనసాగుచున్న ప్రవక్తృత్వ వైభవము వలె వారి సామెత గలదు." (అనగా ప్రవక్తుత్వ రూపము, చిత్రము, స్థాయిని ఊహించుకోవడం జరుగుతుందో అది ఆదమ్ అలైహిస్సలాం నుండి కొనసాగుచున్నది). మరల ఇట్లనిరి: " కాని ఇది అర్థమయ్యేది కాదు. కాని సత్యము, విశ్వసనీయత ఇట్లుండునని అనుచరులు మెరిపించి చూపిరి." మరల వారిట్లనిరి: "వారు అనుభవిస్తూ గడిపిన కష్టముల జీవితమునకు ఉదాహరణ కూడ ఎక్కడా లభించదు. అనుచరుల వర్గము విచిత్రముగా యుండెను, ఆదర్శవంతమైన, అనుసరించ దగిన వర్గమది. వారి హృదయములు నమ్మకముతో నిండియుండెను." మరల ఇట్లనిరి: "నమ్మకము ఏర్పడిన తరువాత క్రమ క్రమంగా ధనము త్యాగము చేయుటకు మనసు కోరును. నమ్మకము పెరిగిన తరువాత అతడు అల్లాహ్ కొరకు ప్రాణమిచ్చుటకు సిద్ధమగును."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 42, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాడ్)

మరల అనుచరుల గొప్పదనమును తెలుపుచు ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. لا تلهيهم تجارة ولا بيع عن ذكر الله (అన్నూర్:38). (అనగా వారిని ఏ వ్యాపారము, క్రయ విక్రయాలు అల్లాహ్ జపము నుండి మైమరిపించవని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా తెలిపెను.) దీనిని వివరించుచు వారిట్లనిరి. ''వారు గొప్ప గొప్ప మార్పులు ఏర్పరచుకున్నరనుటకు ఈ ఒక్క సూక్తియే సరిపోవును. వారికి ఉదాహరణలు ఎక్కడా అన్వేషించినా కూడ కనిపించవని ఆంగ్లేయిలు కూడ ఏకభవిస్తూన్నారు. అరబ్బులు సంచారకులు, అయినను వారిలో ఎంతటి ధైర్యము?, సాహసము! ఆశ్చర్యంను కల్పిస్తుంది."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 304, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాడ్)

మరల వారిట్లనిరి: " వారిని అల్లాహ్ జపము నుండి వ్యాపారము గాని, క్రయ విక్రయాలు గాని అడ్డుకోలేవు. అనగా దైవ ప్రేమలో ఎంతగా నిష్ఠాతులైనారనగాఎంతటి ప్రాపంచిక పనిలో నిమగ్నమైనా కూడ అది వారి స్థితిలో ఆటంకముగా మారలేదు."

(బరాహీనే అహ్మదియ్యా సంపుటి 1, పుట 617, అనుబంధము)

మరల వారిట్లనిరి: "పరిపూర్ణ దాసులు అల్లాహ్ తాలాకే అంకితమై పోతారు. వీరిని గూర్చియే అల్లాహ్ తాలా لا تلهيهم تجارة ولا بيع عن ذكر الله అని తెలుపెను. దేవునితో ఒక స్వచ్ఛమైన అనుబంధాన్ని, అభిమానాన్ని హృదయంలో ఏర్పర్చు కున్నప్పుడు అది అతని నుండి వేరు కాలేదు. ఆ స్థితిని మనము ఈ విధముగా అంచనా వేయవచ్చును. ఒకరి పిల్లవాడు అనారోగ్యమునకు గురి అయినచో తల్లి ఎక్కడికి వెళ్ళినను, ఏ పని చేయుచున్నను ఆమె మనస్సు, ఆలోచనలు మాత్రం ఆ పిల్లవాడి దగ్గరే ఉంటాయి. అదే విధముగా అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన అభిమానమును, అనుబంధమును ఏర్పర్చుకున్న వారు ఎట్టి పరిస్థితులలో కూడ అతని స్మరణను మర్చిపోలేరు."

( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 20-21, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అల్లాహ్‌తో రాజీ పడిన గౌరవనీయ అనుచరులు అల్లాహ్ తఆలాతో ఎటువంటి నిజమైన, ప్రేమపూర్వక సంబంధము ఏర్పచుకొనిరనగా అల్లాహ్ జపమును మరచిపోవుట లేదా ఏదైనా త్యాగము చేయుటకు వెనుకాడెదరనే ప్రశ్నే ఉత్పన్నము కాదు. అనుచరుల చాలా ఉదాహరణలు గలవు.

హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ గురించి ఇట్లు కథనము గలదు. వారి మరణ సమయము సమీపించినప్పుడు తమ కఫన్ (ప్రేత వస్త్రము) ను చూడడానికి తెప్పించుకొనిరి. అది ఎంతో ఖరీదైన వస్త్రముతో చేయబడిన కఫన్ అయినందున వారు తమ చిరంజీవులతో ఇట్లనిరి. ఇంత మంచి వస్త్రములో నన్ను సమాధి చేస్తారా? అని అడిగి, మరల ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ హంజను సమాధి చేయుటకు ఒక్క వస్త్రము మాత్రమే అందుబాటులో వుండెను. అది కూడ ఎంత చిన్నగా వుండెననగా కాళ్లు కప్పినచో తల కనిపించేది, తల కప్పినచో కాళ్ళు కనిపించేవి. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారము కాళ్ళు గడ్డితో కప్పివేయబడెను. మరల అమితమైన భక్తితో ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో నా వద్ద ఒక్క దీనార్ లేదా ఒక్క దిర్హమ్ కూడ లేకుండెను. నేడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభముతో, అల్లాహ్ తఆలా దయానుగ్రహముతో, ఆయా త్యాగములను ఆమోదించినందున అల్లాహ్ తఆలా ఎంత ధనము ఇచ్చాడనగా నా గృహములోని ఒక మూలకు పడి వున్న పెట్టెలో కూడ 40 వేల దీనార్లు పడివున్నాయి. అల్లాహ్ తఆలా నాకెంత ఇచ్చాడనగా మా సత్కర్మల ఫలితము ఈ లోకములోనే ఇచ్చి, పరలోకములోని ఫలితము నాకివ్వబడదేమోననే భయము నాకు కలుగుచున్నది. వారు అనారోగ్యమునకు గురైనప్పుడు కొందరు అనుచరులు వారిని పరామర్శించుటకు వెళ్ళినప్పుడు, వారు బహుశా నీవు నీ ప్రియమైన మిత్రులు అనుచర వర్గీయుల వద్దకు చేరుకోబోవుచున్నావని తెలుపగా వారు రోదించసాగిరి. వెంటనే నేను మరణ భయంతో రోదిస్తున్నానని భావించకుడి. ఎందుకనగా ఏ అనుచరులను మీరు నా సోదరులని అంటున్నారో వారు నిజముగా నా స్థాయికన్న ఉన్నత స్థాయి గల వారు. నేను వారి సోదరుడిని అనబడుటకు అర్హుడినా? కాదా? అనే భయంతో రోదిస్తున్నాని తెల్పిరి. ఈ ప్రాపంచిక ధనము, సామాగ్రితో మేము లబ్ది పొందుచున్నట్లు మా ముందువారు లబ్ది పొందలేదు. దేవుని భక్తి, పారవశ్యతలు ఎంతగా ఉండేవనగా, వారు తమను తాము బలహీనులుగా భావించుకునేవారు. దైవభీతి గలదు, మరణించిన తరువాత దేవుడు స్వీకరించునా లేదా అనే భయంకరమైన ఆలోచనలు ఉండేవి. అల్లాహ్ తాలా తమతో ప్రీతి చెందాలనే దుఆ ఒక్కటి

మాత్రమే చేసేవారు.”

(అత్తబుఖాతుల్ కుబ్రాహ్, లి ఇబ్నే సాఅద్, సంపుటి 3, పుట 88-89; ఖబాబ్ బినుల్ అర్త్ (ర), దారుల్ హాయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 1996).

వారి త్యాగాలు, వారి ధార్మిక సేవ ఇతరుల కన్న తక్కువేమి కావు. హ్జ్రత్ అలి (ర) ఖలీఫాగా ఉన్న రోజులలో వారి మరణం సంభవించింది, హ్జ్రత్ అలి(ర) వారి జనాజ నమాజ్ చదువించారు. ఆ సమయంలో వారు (ర) వీరిని గూర్చి చరిత్రలో లిఖించబడు పదాలు పలికిరి. వారి ఆ పదాలతోనే హ్జ్రత్ ఖబాబ్ (ర) స్థాయిని అంచనా వేసుకోవచ్చును. వారిట్లనిరి: అల్లాహ్ తాలా ఖబాబ్‌పై దయ చూపు గాకా!, వారు ఎంతో ఇష్టముతో, అభిమానంతో ఇస్లాంను స్వీకరించిరి. ఆ తరువాత వలస వెళ్ళే భాగ్యమును పొందినారు. వారు గడిపిన జీవితం ఒక సైనికుని జీవితం వలె ఉండెను. వారు ఎన్నో కష్టాలను ఎదుర్కొనిరి. ఎంతో సహనమును, ఓర్పును, పటిష్టతను ప్రదర్శించిరి. మరల హ్జ్రత్ అలి (ర) ఇట్లనిరి: అల్లాహ్ తాలాసత్కార్యములు చేయు ఇలాంటి వారి ప్రతిఫలమును వృధా చేయడు.

(అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 677, ఖబాబ్ బినుల్ అర్త్ (ర) ప్రచురణ దారుల్ ఫికర్, బెహ్రూత్ 2003)

హ్జ్రత్ ఉమర్ (ర) దృష్టిలో హ్జ్రత్ ఖబాబ్ (ర) స్థాయి ఎంత ఉన్నతమైన్నదో ఒక్కసారి చూడండి. ఎంత గొప్ప స్థాయి వారిది. ఒకరోజు హ్జ్రత్ ఉమర్ (ర) హ్జ్రత్ ఖబాబ్‌ను ఆహ్వానించి, తన సింహాసనముపై కూర్చోబెట్టి, ఇట్లనిరి: ఖబాబ్ మీరు నాతో పాటు ఈ సింహాసనంపై కూర్చోవడానికి అర్హులు. బిలాల్ కాకుండా మరొకరు ఈ సింహాసనంపై కూర్చోవడానికి అర్హులు కారని నేను భావించేవాడిని. వారు కేవలం హ్జ్రత్ బిలాల్ (ర) ఒక్కరే ఈ సింహాసనంపై కూర్చోవడానికి అర్హులని ముందుగా భావించిరి. అందుకు హ్జ్రత్ ఖబాబ్ (ర) ఓ అమీరుల్ మోమినీన్! నిశ్చయముగా బిలాల్ అర్హుడే. కాని వాస్తవమేమనగా బిలాల్‌ను అన్యారాధకుల నుండి కాపాడువారు ఉన్నారు కదా!. చివరికి హ్జ్రత్ అబూబకర్ (ర) వారిని కొనుగోలు చేసి స్వతంత్రం కల్పించిరి. కాని నన్ను ఆ దౌర్జన్యాల నుండి కాపాడు వారు ఎవ్వరు లేకుండిరి. ఒక రోజు ఆ దుష్టులు నన్ను పట్టుకొని మంటలో కూడ వేశారు. ఆపై ఒక దుర్మార్గుడు నా చాతిపై కాలు పెట్టి నన్ను నొక్కిపట్టెను. అందువలన నేను ఆ మంటల నుండి తప్పించు కోలేకపోయాను. నా వీపు బొగ్గులపై ఉండడం వలన నా వెనుక భాగం కాలిపోయింది. బొగ్గులతో మంట పెట్టి వాటిపై పరుండబెట్టిరి. ఆ తరువాత హ్జ్రత్ ఖబాబ్ (ర) తన చొక్కాను విప్పి తన శరీర గాయాలను చూపిరి. అక్కడ తెల్లటి గీతలతో కూడిన గుర్తులు ఉండెను. ఎర్రగా కాలుచున్న బొగ్గులపై పరుండ బెట్టినందున ఈ గాయపు గుర్తులు ఏర్పడ్డాయి. క్రొవ్వు కరిగిపోయింది. చర్మం కాలి బిగుతుపట్టుక పోయింది. ఆ తరువాత తెల్లని చర్మం లోపలి నుండి పైకి రావడం జరిగింది. హ్జ్రత్ ఖబాబ్ (ర) బదర్, ఒహద్ మరియు ఖందక్ యుద్ధాలలో కూడ పాల్గొనిరి. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నప్పటికి దేవుడు నాతో సంతృప్తి చెందునాడా? లేదా? అనే భయం వారిని మరణ సమయంలో ఆవహించినది.

(అత్తబుఖాతుల్ కుబ్రాహ్, లి ఇబ్నే సాఅద్, సంపుటి 3, పుట 88; ఖబాబ్ బినుల్ అర్త్ (ర), దారుల్ హాయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 1996).

మరో అనుచరుడు మఆజ్ బిన్ జబల్ వుండిరి. వారు తహజ్జుద్ చదివేవారని, సుదీర్ఘ ప్రార్థన చేసేవారని వారి గురించి ఒక కథనములో గలదు. వారి తహజ్జుద్ ప్రార్థన గురించి వారి సమీపులు ఇట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా ఆస్థానములో వారిట్లు వేడుకునేవారు. ఓ నా అల్లాహ్! ఇప్పుడు అందరు నిద్రించుచున్నారు. కండ్లు నిద్రించుచున్నవి. ఓ అల్లాహ్! నీవు సంపూర్ణ జీవనుడవు, స్వయంభువు, సర్వ స్థితి కారుణుడవు. నీతో నేను స్వర్గమును ఆశించుచున్నాను. కాని ఇందులో అనగా సత్కర్మలు చేయుటలో నేను సోమరుడను. అగ్ని నుండి దూరము పారిపోవుటలో బలహీనున్ని, అశక్తుడును. నకరాగ్ని నుండి దూరముండుటకు పుణ్యములు చేయాలని నాకు తెలుసు. కాని దాని నుండి మోక్షము పొందుటలో నేను చాలా బలహీనున్ని. ఓ అల్లాహ్! నీవు నీ వద్ద నుండి నాకు మార్గదర్శనము ప్రసాదించుము. ప్రళయ దినము మరియు నీవు నీ వాగ్దానాలను మరచిపోని రోజు కూడ పనికి వచ్చు మార్గదర్శనమును ప్రసాదించుము. దైవ మార్గములో ఎంతో అధికముగా ఖర్చు చేసేవారు. ఖర్చు చేయడం వలన వారు అప్పుల పాలయ్యేవారు.

(అసదుల్ ఘాబా, సంపుటి 4, పుట 402, మఆజ్‌బిన్ జబల్ (ర) ప్రచురణ దారుల్ ఫికర్, బెహ్రూత్ 2003)

హ్జ్రత్ ఖఆబ్ బిన్ మాలిక్ కుమారుడు హ్జ్రత్ మఆజ్ (ర)ను గూర్చి ఇలా తెల్పిరి: హ్జ్రత్ మఆజ్ (ర) తో అల్లాహ్ తాలా ఎంతో ఆశ్చర్యకరమైన విధముగా వ్యవహరించెవాడు. అది ఎంతో అద్భుతముగా కనువిందు చేసేది. వారు ఎంతో దయాగుణం గలవారు. వారి దుఆలు కూడ చాలా అధికముగా స్వీకరించబడేవి. అల్లాహ్ తాలాతో కోరినవన్ని అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించేవాడు. అల్లాహ్ తో వారికి ఒక ప్రత్యేక అనుబంధము ఉండేది. ఒకవేళ అప్పులు అధికమైనచో వాటిని తీర్చు మార్గాలను కూడ అల్లాహ్ తాలా చూపేవాడు. ఒక అద్భుత అవగాహన, దివ్యదృష్టి అల్లాహ్ తాలా వారికి ప్రసాదించెను.

(అల్ మఅజుముల్ కబీర్, లిత్త్రిబ్రాని, సంపుటి 20, పుట 30-32. హదీస్ 44, దారుల్ హాయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 2002).

ఆయా అనుచరులలో ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి ఒక విప్లవము సృష్టించినందున ఈ ప్రేమానురాగ సంఘటనలు సంభవించినవి. ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అల్లాహ్ తఆలా పట్ల అపురూపమైన ప్రేమ ఉండేది. ముందుగా తెల్పినట్లు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దివ్యశక్తియే వారిలో ఈ విప్లవాన్ని సృష్టించింది. అలా జరగనిచో ప్రేమాభిమానలతో కూడిన ఇలాంటి కథనాలు వెలుగులోకి వచ్చేవి కావు. అల్లాహ్ ప్రీతి కోసం ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించు కథనాలు కూడ వర్ణనాతీతం. ఈ విషయాన్ని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ వివరించిరి.

హ్జ్రత్ షమ్మామ్ బిన్ ఉస్మాన్ (ర) ను గూర్చి చరిత్రలో ఒక అద్భుత ఘట్టమును పొందుపర్చబడింది. అలా అది కూడ వారికి ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమను వ్యక్త పరుస్తుంది. ఇస్లాం కోసం అత్యున్నతమైన త్యాగముగా గుర్తింపబడినటువంటి ఘటన అది. ఉహద్ యుద్ధము సమయమున హ్జ్రత్ తల్హా తమ హస్తమును ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ముఖమునకు అడ్డు పెట్టి బాణము తగలకుండా అభిమానము చాటుకున్న కథనము ఉన్నచోట, అక్కడ హ్జ్రత్ షమ్మాస్ కూడ చాలా గొప్ప పాత్ర పోషించిరి. హ్జ్రత్ షమ్మాస్ ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి ప్రతి దాడిని తాను ఎదుర్కొనెను. హ్జ్రత్ షమ్మాస్ గురించి ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. షమ్మాస్‌ను నేను దేనితోనైనా పోల్చదలచినచో అతన్ని ఒక ఢాలుతో పాల్చెదను. ఉహద్ మైదానములో అతడు నా కొరకు ఢాలుగా మారెను. అతడు నా ముందు, వెనుక, కుడి ఎడమ రక్షించుచు తుది శ్వాస వరకు పోరాడెను. ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏటు వైపు చూసినను హ్జ్రత్ షమ్మాన్ (ర) ఎంతో ధైర్యవంతముగా పోరాడేవారు. శత్రువుఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేసినప్పుడు, వారు సొమ్మసిల్లి క్రింద పడిపోయిరి. అయినా కూడ షమ్మాస్ ఢాలు తీసుకొని ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను కాపాడుటకు నిలబడి యుండను. చివరికి వారు కూడ గాయపడి పోయిరి. ఆ స్థితిలోనే వారిని మదీనకు తీసుక రావడం జరిగింది. హ్జ్రత్ ఉమ్మే సల్మా (ర) ఇట్లనిరి: వీరు మా పిన్నాన కుమారుడు, నేను వీరి బంధువును, సంబంధికురాలిని. అందు కోసం నా గృహములోనే వారి వైద్యం, చికిత్స జరుగవలెను. కాని బలమైన గాయాలు తగలడం వలన వారు రెండు మూడు రోజులలోనే మరణించిరి. ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: ఇతర అమరులను సమాధి చేసినట్లుగానే హ్జ్రత్ షమ్మాస్‌ను కూడ ఆ దుస్తువులతో సమాధి చేయమని సూచించిరి.

(అత్తబుఖాతుల్ కుబ్రాహ్, లి ఇబ్నే సాఅద్, సంపుటి 3, పుట 131;

షమ్మాస్ ఇబ్నే ఉస్మాన్ (ర), పుట 115, తల్హా బిన్ ఉబైద (ర). దారుల్ హాయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 1996).

మరొక అనుచరుడు సయీద్ బిన్ జైద్ ఉండేవారు. వీరు హజ్రత్ ఉమర్ (ర) బావ గారు. వీరు ఇస్లాంను స్వీకరించారనే విషయమును తెలుసుకున్న హజ్రత్ ఉమరన (ర) వీరిపై చెయ్యి ఎత్తగా వారి సోదరి అడ్డు నిలిచెను. అందుకు వారు గాయపడిరి. ఆ సంఘటన హజ్రత్ ఉమర్ (ర) ను ఎంతగా ప్రభావితం చేసిందనగా వారు ఇస్లాం స్వీకరించుటకు ప్రేరేపించింది.

(సిరత్ ఇమ్నే హష్షామ్ పుట 251-252, ఇస్లాం ఉమర్ బిన్ ఖత్తాబ్, ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతి, బెహ్రూత్ 2001)

హజ్రత్ సయీద్ యొక్క నిర్భయతత్వం, దైవభీతికి చెందిన ఒక ఘటన మనకు ఇలా తెలుస్తుంది. కొంత భూమిపై వారి జీవితం గడుస్తుండేది. కొన్ని గుంటల భూమి. మరొక మహిళ భూమి కూడ వీరి భూమి ప్రక్కనే గలదు. ఆ మహిళ వీరి భూమిని కూడ తన భూమిగా తన భూమి అని ప్రచారం చేస్తూ, దానిని వీరు ఆక్రమించినారని ఆరోపణ చేయసాగింది. అప్పుడు వారు ఇందు కోసం ఎలాంటి వ్యాజ్యము నేయవలసిన అవసరం లేదు, నేను నా భూమినంతయు నీకు ఇచ్చివేస్తున్నానని చెప్పి వారు పూర్తిగా వదిలివేసిరి. వారు తమ భూమిని ఆ మహిళకు ఇచ్చివేస్తూ ఇట్లనిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలుపుచుండగా నేను విన్నాను. ఎవరైనా అన్యాయముగా ఇతరుల భూమిలోని ఒక జానెడు భూమిని ఆక్రమించినను వారు ప్రళయ దినము నాడు దానికి ఏడు రెట్లు అధికమైన భూమిని వారితో మోయించబడుతుంది. అందుకే నేను ఈ ఆరోపణను ఎదుర్కొనకూడదని అనుకున్నాను, వ్యాజ్యము చేయకూడదని అనుకున్నాను. అంతేగాకా ప్రపంచీకులు నేను ఇతరుల భూమిని ఆక్రమించినానే నిందలు వేయకూడదని భావించాను. ఒక మహిళ భూమిని ఆక్రమించారని, అందరికి తెలియడంతో తిరిగి ఇచ్చివేశారని కూడ ఎవరైన అనుకోవచ్చును. వారు చాలా దుఆలు చేసేవారు. అందుకే వారు ఈ నిందల నుండి తనను తాను కాపాడుకొనుటకు ఆ మహిళను గూర్చి ఈ విధముగా దుఆలు చేసిరి. ఒకవేళ ఈ మహిళ పీడితురాలు కాకుండ దైర్జన్యురాలైనచో ఓ అల్లాహ్ ఈమెకు తగిన బుద్ది చెప్పుము, ఆమెకు దుస్థితి కల్పించుము. తదుపరి వారు ఇలా తెల్పిరి, చివరికి ఆ మహిళ అంధురాలుగా మారి నాశనయమైనది. గుణపాఠమునకు నిదర్శనమైనది.

(సహి ముస్లిం కితాబుల్ ఫరాయిజ్, బాబ్ తహిరీముజ్జులమ్, హదీస్ 4134).

సత్యము పలుకుటలో ఎవరితో భయపడక పోవడమనేది అనుచరుల లక్షణము. హజ్రత్ సయీద్ బిన్ జైద్ గురించి ఒక కథనమిట్లు గలదు. ఒక రోజు కూఫా (నగరములో) అమీర్ ముఆవియా నియమించిన గవర్నర్ జామి మస్జిదులో కూర్చొని వుండిరి. అక్కడ హజ్రత్ సయీద్ కూడ ఉపస్థితులై వుండిరి. గవర్నర్ వారిని ఎంతో సాదరంగా స్వాగతించి తమ ప్రక్కన కూర్చోబెట్టిరి. ఇంతలోనే కూఫాకే చెందిన ఒక వ్యక్తి వచ్చి హజ్రత్ అలీని దూషించడం మొదలు పెట్టెను. హజ్రత్ సయీద్ వెంటనే తీవ్ర కోపానికి గురి అయ్యెను, అంతేగాని గవర్నర్ ముందు దూషించుచున్నాడు కదా, నేను మౌనం వహించడంలోనే సభ్యత గలదని వారు భావించకుండా ఇట్లనిరి. అబూబకర్, ఉమర్, ఉస్మాన్, అలీ, తల్హా, జుబైర్ బిన్ అవ్వామ్, సాద్, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ స్వర్గములో యుందురని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నట్లు నేను విన్నాను. పదవ వ్యక్తి కూడ వున్నాడు. కాని నేనతని పేరు చెప్పను. బలవంతము చేసి అడగగా ఆ పదవ వ్యక్తి నేను సయీద్ బిన్ జైద్ అని చెప్పిరి.

(సునన్ అబూ దావూద్, కితాబు స్సనత్, బాబ్ ఫిల్ ఖులఫాఅ, హదీస్ 4649-4650).

వారు మరో హదీసు కూడ తెలిపిరి. అన్నిటికంటే పెద్ద వడ్డీ అనగా నిషేధిత వస్తువు ఒక ముస్లిం గౌరవముపై అక్రమంగా దాడి చేయుటయే.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ అదబ్, బాబ్ ఫిల్ ఘీబత్, హదీస్ 4876)

నేడు దీనినే ముస్లిములు మరిచిపోయారు. ముస్లిములు తమ స్వార్థముల కొరకు ముస్లిముల గౌరవముపై దాడి చేయుచున్నట్లు మనము చూడవచ్చును.

మరొక అనుచరుడు హజ్రత్ సుహైబ్ బిన్ సన్నాన్ రోమి (ర) గారి ప్రస్తావన కూడ గలదు. అల్లాహ్ తాలా ముసల్మానులకు వలస వెళ్ళుటకు అనుమతి ఇచ్చినప్పుడు ఇతర ముసల్మానులతో పాటు హజ్రత్ సుహైబ్ (ర) కూడ ప్రస్తానం (హిజ్రత్) చేయాలని నిశ్చయించుకొనిరి. వారు బానిసగా ఉన్న సమయంలో ఇస్లాంను స్వీకరించిరి. ఆ తరువాత వారు స్వతంత్రం పొందిరి. ఆ తరువాత అభివృద్ధి చెందుతూ వ్యాపారం చేయడం ప్రారంభించిరి. అలా నెమ్మది నెమ్మదిగా అభివృద్ధి చెందుతూ గొప్ప ధనికుడైన వర్తకుడయ్యెను. వ్యాపారం ద్వారా చాలా ధనమును సంపాధించెను. వారు ప్రస్తానం చేయుటకు సిద్ధమైనప్పుడు మక్కా వాసులు వారితో నీవు ఒక బానిసగా మా నగరానికి వచ్చావు, కావున ఇక్కడ నీవు సంపాధించిన ధనమును ఇక్కడి నుండి తీసుకపోవుటకు మేము అనుమతించమని అడ్డు తగిలిరి. అందుకు వారు ఒకవేళ నేను ఈ ధనమును వదిలినచో మీరు నన్ను వెళ్ళనిచ్చెదరా? అని అడిగి, చివరికి వారికి తన సగం ధనమును ఇచ్చివేసి ప్రస్తానం ప్రారంభించిరి. వారు తన కుటుంబముతో మదీన వైపు ప్రయాణిస్తుండగా మరికొందరు మక్కా వాసులు వారిని వెంబడించిరి. సుహైబ్ చాలా ధైర్యశాలి. విల్లు విద్యలో కూడ ఆరి తేరినవాడు, ఎంతో ప్రావీణ్యత గలవాడు. వారిని మక్కా వాసులు వెంబడించడను చూసి తన బుట్టలో గల బాణాలన్ని నేలపై పరిచెను. వారిని చూస్తు ఇట్లనెను. ఓ ఖురైష్ ప్రజలారా!, నేను మీ కన్నా విల్లు విద్యలో ప్రావీణ్యుడననే విషయము మీకు కూడ తెలుసుకదా!, నా చివరి బాణము ముగిసే వరకు మీరు నా వద్దకు చేరలేరు. ఆ తరువాత నా ఖడ్గంతో మీరు పోరాడవలసి యుండును. కావున మీరు నన్ను సురక్షితముగా వెళ్ళనివ్వడమే మీకు మంచిది. అందుకు ఫలితముగా ఫలాన చోట దాచిన నా ధనమును మీరు తీసుకొనుమని తెలిపెను. ఈ విధముగా వారు ఎంతో వివేకమును ప్రదర్శిస్తూ తన ధనమును త్యాగము చేస్తూ, తన కుటుంబ సభ్యులతో పాటు, తాను కూడ సురక్షితముగా మదీన చేరుకున్నారు. సుహైబ్ (ర) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఏ విధముగా తన ధనమును త్యాగము చేసి మదీన చేరుకున్నారో పూర్తిగా వివరించగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు ఏమి నష్టపోయే పని చేయులేదు. ఎంతో


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

ప్రయోజనకరమైన పని చేశావని పొగిడిరి.

(అత్తబుఖాతుల్ కుబ్రాహ్, లి ఇబ్నే సాఅద్, సంపుటి 3, పుట 121; సుహైబ్ బిన్ సన్నాన్. దారుల్ హయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 1996).

ప్రతి అనుచరుడు విభిన్న దృక్పథము కలిగియుండిరి. ఒక సందర్భమున హజ్రత్ ఉమర్ రజి. హజ్రత్ సుహైబ్‌తో ఇట్లనిరి. నీవు తరచుగా ప్రజలకు అన్నదానం చేస్తుంటావు. ఇందులో వృధా అవుతుందోననే ఆందోళన నాకు కలుగుతుంది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశము ప్రకారమే నేనీ అన్నదానం చేయుచున్నాని హజ్రత్ సుహైబ్ అనిరి. ప్రజలకు అన్నదానం చేసేవారు, సలాం ఆచారమును పాటించేవారు మీలో ఉత్తములని వారు (సల్లం) అనిరి. నేను ఈ ఉపదేశమును బాగా గుర్తుంచుకున్నాను, పవిత్ర సంపాదనను తప్ప నేను మరేమి వినియోగించను. వృధా చేయను.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 924. హదీస్ 24422. ముసన్నిద్ సుహైబ్ బిన్ సన్నాన్(ర) ప్రచురణ, ఆలముల్ కుతుబుల్ ఇల్మియతి, బెహ్రూత్ 1998)

హజ్రత్ ఉమర్ రజి. దృష్టిలో హజ్రత్ సుహైబ్ స్థానమెంతో గొప్పగా వుండెను. తన అంత్యక్రియ ప్రార్థన హజ్రత్ సుహైబ్ చదివించాలని తదుపరి ఖలీఫా ఎన్నికయ్యే వరకు వారే నమాజులు చదివించాలని కూడ హజ్రత్ ఉమర్ (రజి) ఆదేశించి యుండిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 423, ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్ (ర), ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్రతనిచ్చిన హజ్రత్ జైద్ కుమారులు హజ్రత్ ఉసామా కూడ ఎంతో అదృష్టవంతులై వుండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రేమ పట్టా వారికిచ్చియుండిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 91, ఉసామా బిన్ జైద్ (ర), ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003)

వారిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతగా ప్రేమించే వారో ఆ విషయాన్ని స్వయముగా హజ్రత్ ఉసామా తెలియజేస్తూ ఇట్లనిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఇమామ్ హుసైన్‌ను మరియు నన్ను ఇద్దరిని తన రెండు తొడలపై కూర్చోబెట్టుకొని ఓ అల్లాహ్ నీవు వీరిరువురిని ప్రేమించు, నేను కూడ వీరిని ప్రేమిస్తున్నాను. అని దుఆ చేసిరి.

(అల్ మోఅజ్జమిల్ కబీర్ లిత్త్రిబ్రాని, సంపుటి 3, పుట 47, హదీస్ 2642, ప్రచురణ దారుల్ హయా, అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 2002)

కాని సంస్కరణ, ధర్మము విషయము వచ్చినప్పుడు అక్కడ కేవలం అల్లాహ్ ఆదేశములను మాత్రమే పాటిస్తారు. వ్యక్తిగత ప్రేమ అంతమైపోవును. హజ్రత్ ఉసామా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో బాల్యవయస్సులో ఉండెను. అంతేగాకా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన సమయానికి కూడ ఉసామా వయస్సు కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. అయినా కూడ వారికి కొన్ని యుద్ధాలలో పోరాడు అవకాశం లభించినది. ఒకసారి యుద్ధములో ఒక సంఘటన ఇట్లు సంభవించెను. ఒక అవిశ్వాసుడు ఉసామాకు ఎదురయ్యెను. అతడు వెంటనే కలిమా చదివెను. మరణ భయముతో అతడు కలిమా చదివానడని భావించి వారతనిని హతమార్చిరి. హజ్రత్ ఉసామా ఇట్లు తెలిపిరి. ఈ సంఘటనను నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపినప్పుడు అతడు కలిమా చదివినను నీవతడిని హతమార్చావా? అని వారు ఎదురు ప్రశ్నించిరి. అతడు తప్పించుకొనుటకు మాత్రమే కలిమా చదివెనని నేను సమాధానమిచ్చితిని. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీవు అతని హృదయమును చీల్చి చూచితివా?, అతను కలిమా షహాదత్ చదివినను నీవతన్ని హతమమార్చితివా? ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వాక్యమును ఎన్ని సార్లు పలికినారనగా నేను ఇంతకు ముందు ముస్లిం కాకుంటే ఎంత బాగుండునని భావించితిని. లా ఇలాహ ఇల్లల్లాహ్ చదివిన వ్యక్తిని భవిష్యత్తులో నేనెన్నడు హతమార్చనని ప్రతిజ్ఞ చేసితినని ఉసామా తెలిపిరి.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ బఅస అన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం ఉసామా బిన్ జైద్. హదీస్ 4269) (అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 91-92, ఉసామా బిన్ జైద్ (ర), ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003)

నేటి ముస్లిములు కూడ ఈ విషయములను అర్థము చేసకున్నచో బాంగుడును. ఇస్లాం పేరున ఇతరులపై ఎలాగు హింసకు దిగుచున్నారు. ఇది వేరు విషయము, కాని ముస్లిములు పరస్పరం ముస్లిములను హతమార్చుచు కొనుచున్నారు. సీరియా యుద్ధమును చూచినచో అది మొదలైనప్పటి నుండి లక్షలాది మంది అక్కడ హతమార్చబడిరని చెప్పుకోవడం జరుగుతుంది. ముస్లిములను ముస్లిములే హతమార్చిరి. కలిమా చదివేవారే ఇతరులను చంపుచున్నారు. యెమెన్‌లో కలిమా చదివేవారే హత్యకు గురగుచున్నారు. ఇతర రకాల హింసలు జరుగుచున్నవి. పీడించబడుచున్నారు. అనుచరుల ప్రేమ, ప్రవక్త పట్ల నినాదాలు చేయడమే కాక వాటి ప్రకారము ఆచరించే విధముగా ముస్లిములకు అల్లాహ్ తఆలా తెలివి ప్రసాదించుగాక! కాని వీరు ఇస్లాం పేరున తమ కోరికలను తీర్చుకుంటున్నారనేదే వాస్తవం. ఇస్లాం ఓనమాలు కూడ వారికి తెలియవు. తమ ఆధిక్యత నిరూపించుకొనుటయే వారి ప్రయత్నము. నోటితో అల్లాహ్ తఆలాను జపిస్తారు. కాని మనసులో స్వార్థమే యుండును. ప్రపంచములో నిజమైన నిష్ఠాపరతను ఏర్పాటు చేయుటకే ఈ కాలములో అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ముస్లిములు వారిని స్వీకరించనంత వరకు వారి సంస్కరణ సాధ్యం కాదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసునిగా చేసి ఈ కాలములో పంపిన మార్గదర్శకున్ని విశ్వసించే అనుగ్రహము లభించినందుకు మనము కృతజ్ఞతలు తెలుపవలెను. అనుచరుల స్థాయి గురించి కూడ వారు మనకు తెలిపిరి. వారిని అనుసరించవలెనని ఉపదేశించిరి. అనుచరుల ఉదాహరణలు ఎట్లుండెనో వారు చెప్పిరి. వారిని మీరు ఆదర్శముగా తీసుకోవలెను. వారిని అనుసరించుటకు ప్రయత్నించవలెను. ఈ విషయమును గుర్తుంచుకొని, వారి (మసీహ్ అలైహిస్సలాం) ఉపదేశములను అర్థము చేసుకొని, వాటిని ఆచరించుటకు ప్రయత్నించినప్పుడే మనము స్వచ్ఛమైన ముస్లిములము కావచ్చును.

వారొక చోట ఇట్లనిరి: " వాస్తవమేమనగా, మానవుడు తన కోరికలను, తన స్వార్థాలను వదలి అల్లాహ్ ఆస్థానంలో చేరనంత వరకు అతడు ఏమి సాధించలేడు, పైగా నష్టపోతాడు. కాని అతడు అన్ని కోరికలను, స్వార్థములను వీడి స్వచ్ఛతతో, నిర్మలమైన మనస్సుతో దేవుని ఆస్థానములో చేరినచో అల్లాహ్ తాలా అతనికి అతడు కోల్పోయినవన్ని ప్రసాధించును. ఆపై అల్లాహ్ తాలా అతనికి సాహాయ సహకారములను అందించును. కాని నిబంధన ఏమిటనగా, అందుకు మానవుడు మరణించుటకు కూడ సిద్ధముగా ఉండవలెను, అతని మార్గములో అన్ని రకాల అవమానములను, మరణములను ఆనందముగా






ఆహ్వానించాలి."

మరల వారిట్లనిరి: "చూడండి ప్రపంచము అంతమవును. కాని దాని అభిరుచులు అల్లాహ్ కోసం ప్రపంచమును వీడిన వారికే లభించును. ఈ కారణం వలనే " (ప్రస్తుతం మనము అనుచరుల కథనాలను విన్నాము, వారు అల్లాహ్ తాలా కోసం ప్రపంచమును వదిలినప్పుడు, వారికి అల్లాహ్ తాలా అధికముగా అనుగ్రహించెను. అయినా కూడ వారికి వారి తుది ఫలితమును గూర్చి ఆవేదను ఉండేది. ఇంతగా వారు అనుగ్రహించబడినను, వారికి పరలోక చింతనే అధికముగా ఉండెను.) మరల ఇట్లనిరి: " అల్లాహ్ అనుగ్రహం పొందు వ్యక్తి ఈ ప్రపంచములోనే స్వీకరించబడును. ఈ మన్ననల కోసమే ప్రపంచీకులు అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటారు. ఏదో విధముగా వారికి ఏదైన బిరుదు లభించాలని, ఏదైన గౌరవం పొందాలని, లేదా ఆస్థానంలో కుర్చి దొరకాలని, లేదా ఆస్థానీకులలో ఒకరిగా నియమించబడాలని ప్రయత్నాలు చేస్తుంటారు. మొత్తానికి దేవుని కోసం ప్రపంచమును వీడుకొనుటకు సిద్ధముగా ఉన్నవారికే ప్రపంచ గౌరవాలన్ని వారికే అనుగ్రహించ బడుతాయి. అందరి హృదయాలలో వారి పట్ల గౌరము, అభిమానమును కల్పించడం జరుగుతుంది. కేవలం వదిలివేయడమే గాకుండా పూర్తిగా వదిలి వేస్తారు. ఇలా దేవుని కోసం సర్వస్వం అర్పించువారికి అన్ని ఇవ్వబడుతాయి. దేవుని మార్గంలో వారు సమర్పించిన వాటిలో నుండి చివరికి కొన్నింటినైన పొందకుండా వారు మరణించలేరు. అల్లాహ్ తాలా ఎవరి అప్పును తన వద్ద ఉంచుకోడు. కాని విచారకరమైన విషయమేమనగా, ఈ విషయాలను అర్థం చేసుకొనువారు, వీటి వాస్తవాన్ని గ్రహించువారు చాలా తక్కువ మంది గలరు."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 398-399, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

వారి ఉపదేశములను పాటించుచు, అతని ప్రవక్తను నిజమైన రీతిలో అనుసరించుచు, ఆదేశములను పాటించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక!

జుమఅ తరువాత గౌ॥ అమతుల్ మజీద్ అహ్మద్ భర్త గౌ॥ చౌదరి నాసిర్ అహ్మద్ యు,కే జమాఅత్ ఉప అధ్యక్షులు, జాతీయ స్థిరాస్థుల శాఖకు ఇంచార్జ్ గారి నమాజ్ జనాజ చదువించెదను. జనవరి 9, 2018న వారు పరమపదించిరి. انا للہ وانا الیہ راجعون . వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ సన్నూరి గారి ముని మనుమరాలు. వివాహం తరువాత 1978లో వీరు మస్జిద్ ఫజల్ లండన్ సమీపంలో నివాసం ఏర్పర్చుకొనిరి. నమాజ్, రోజాలను క్రమం తప్పకుండా పాటించేవారు. చెందాలను కూడ క్రమబద్ధముగా చెల్లించేవారు. చాలా సానుభూతి గలవారు, ఆతిథ్య మర్యాదలు గలవారు, పుణ్యాత్మురాలు, స్వచ్ఛమైన మనస్సు గలవారు, ఇతరుల బాధలను, కష్టాలను పంచుకునేవారు. ఖిలాఫత్ పట్ల ఎంతో అభిమానంను కల్గి ఉండిరి. తమ సంతానాన్ని కూడ అభిమానమును చూపించాలని ప్రోత్సహించేవారు. నమాజ్‌లు సల్పవలెనని క్రమముగా సూచించేవారు. పిల్లలకు మంచి క్రమ శిక్షణ నేర్పించేవారు. వారితో పాటు తమ వీధిలో గల పిల్లలకు కూడ పవిత్ర ఖుర్‌ఆన్ పఠనమును నేర్పించు భాగ్యమును కూడ పొందిరి. యు,కేకు చెందిన లజ్నా ఉపశాఖలోని సేవా కార్యక్రమాలు, ఆతిథ్య భాగాలలో సేవలందించడమే గాకుండా, జల్సా సాలానలో ఆతిథ్య నిర్వహకురాలిగా కూడ బాధ్యతలు నిర్వహించేవారు. వారు తమ గుర్తుగా తన భర్త నాసిర్ అహ్మద్ గారితో పాటు నలుగురు కుమార్తెలను వీడి వెళ్ళిరి. ప్రస్తుత మరియు మాజి యు.కే లజ్నా అధ్యక్షురాలు షమాయిలా నాఖి గార్లు వారిని గూర్చి ఇలా వ్రాసిరి. ఎంతో ప్రేమాభిమానాలు గలవారు, వారిని కలిసిన ప్రతి ఒక్కరు వారి ప్రేమాభిమానాలతో అనుభూతి చెందేవారు. జల్సా సాలానలో చాలా కాలం వరకు ఆతిథ్య నిర్వాహకురాలిగా బాధ్యతలు చేపట్టిరి. ఎంతో శ్రద్ధతో తమ బాధ్యతలను నిర్వహించేవారు. ఆతిథ్య కార్యదర్శిగా కూడ సేవలందించిరి. ఎంతో వినయముతో సేవలందించేవారు.

అల్లాహ్ తాలా ఈ క్రీ॥ శే॥ ల స్థాయిని పెంచును గాకా!, వారి పుణ్య లక్షణాలను వారి కుమార్తేలు అలవర్చు కొనురుగాకా!, నమాజ్ తరువాత వారి అంత్యక్రియ ప్రార్థన చదివించెదను. బయటకు వెళ్ళి నమాజ్ చదువించెదను, మీరు ఇక్కడే ఉండగలరు.

### ఈవిందును డిష్‌లో వీనవైౖ ఆస్వాదించుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు ఏనాటినుండో ఒక అంతులేని కోరిక ఉండేది. అది ఏమనగా వారి గృహములకు నలు దిక్కుల అహ్మదియుల గృహములు ఉండవలెను, ప్రతి గృహమునకు వారి గృహమునుండి ఒక కిటికి తెరవబడి యుండవలెను. ప్రతీ అహ్మదియుని సంతోషం, దు:ఖం లో పాల్గొనవలెయును.

అల్లాహ్ అసంఖ్యాక అనుగ్రహముల వలన వారి కోరికను నెరవేర్చుతు మనకు ఎం.టి.ఎ లాంటి గొప్ప అద్భుతమైన ఆధ్యాత్మిక విందు భాగ్యము ప్రసాధించెను. ఆ అకాశపు బహుమానమును గౌరవిస్తు, దాని ద్వారా సరియైన ప్రయోజనాన్ని పొందవలసిన బాధ్యత మనందరిపైన కలదు. ప్రతి గృహములో ఏం.టి.ఎ ఏర్పాటు చేసుకున్నప్పుడు మరియు ఆ గృహములో నివసించే వారందరు దానినుండి ప్రయోజనం పొందుచున్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. అప్పుడే మనకు మన వంశంనకు క్రమశిక్షణ లబించును. ప్రత్యేకించి ఖలీఫా గారి కార్యక్రమములు, ప్రత్యక్షప్రసారాలు, జు:మా ప్రసంగములు మొ॥నవి మనకు, మనపిల్లలకు జీవనాధారములు.

## యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సందర్భాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

**(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

( 1వ పేజి తరువాత చదువుము)

ఇందుకోసము జాతులను తయారు చేసెను. అతి త్వరలో అవి ఈ పరంపరలో చేరును. ఎందుకనగా ఇది ఆ సర్వశక్తి మంతుని కార్యము. అతనికి అసాధ్యమనేది ఏమియు లేదు.

ఈ జల్సా నిర్వాహణ ముఖ్య లక్ష్యం, ఉద్దేశమేమనగా, మన జమాఅత్ సభ్యులు పదే పదే కలుసుకోవడం వలన వారి హృదయంలో కేవలం పరలోక మార్గమును అనుసరించు ఆలోచనలు కల్గు విధముగా స్వచ్ఛమైన మార్పు రావలెను. వారిలో దైవభీతి సిద్ధించాలి. వారిలో భక్తి, భావనలు, నిష్టాపరత, సున్నిత స్వభావం, పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం వంటివి పెంపొంది ఇతరులకు మార్గదర్శకులుగా నిలువాలి. వినయ విధేయతలు, ఆతిథ్య ధోరణి, సద్గుణములు వారిలో ఏర్పడాలి. ధార్మిక కార్యకలాపాల కోసం వారిలో ఉత్సాహం కలగాలి.

ఈ జల్సాలో విశ్వాసం, నమ్మకం, విజ్ఞానం అభివృద్ధి చెందుటకు కావలసిన ఎంతో వివేకవంతమైన, విజ్ఞానవంతమైన వాస్తవాలను వినిపించడం జరుగుతుంది. ఈ జల్సాల వలన కల్గు మరొక తాత్కాలిక ప్రయోజనమేమనగా ప్రతి సంవత్సరము ఈ జమాఅత్‌లో చేరునట్టి నూతన అమ్మదీయులు ఒక నిర్ణయిత సమయంలో ఇక్కడికి చేరుకొని తమకన్న ముందు ఈ పరంపరలో చేరిన తమ సోదరులను చూసుకొను అవకాశం లభించును. ఫలితముగా పరస్పరం పరిచయం చేసుకొని తమలో ఒక అనుబంధమును ఏర్పర్చుకొందురు.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1905లో వసియ్యత్ అనే వ్యవస్థను స్థాపించిరి. సద్గుణములు గల ఒక జమాఅత్‌ను ఏర్పాటుచేయడమే దీని లక్ష్యము. మరల వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా గారి ఒక ఆదేశానుసారం ఇట్లు తెల్పిరి. దేవుని అనుగ్రహం పొందుటకు వసియ్యత్ వ్యవస్థ ఒక మంచి మార్గము. మరల వారు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) గారి నిజామే నౌ అనే ప్రసంగమును ఆధారము చేసుకొని వసియ్యత్ యొక్క ప్రాముఖ్యతను, శుభములను గూర్చి తెల్పిరి.

ఆ తదుపరి నూర్ ఆసుపత్రి స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భమును పురస్కరించుకొని ప్రచురించిన " అన్నూర్ " సెవీనియర్‌ను ఆవిష్కరించిరి. గౌ॥ హమీద్ కౌసర్ గారు, నాజిర్ దావత్ ఇలల్లాహ్ మర్కజియ్యా, నూర్ అసుపత్రి సేవలను గూర్చి సంక్షిప్త పరిచయం చేస్తూ, సెవీనియర్‌ను పరిచయం చేసిరి. సమావేశ అధ్యక్షులు గౌ॥ మౌలాన జలాలొద్దిన్ నయ్యర్ గారు సెవీనియర్‌ను ఆవిష్కరిస్తున్న సమయంలో గౌ॥ సిరాజ్ అహ్మద్ గారు, ఎడిష్నల్ నాజిర్ ఆలే జునూబి హింద్, గౌ॥ డాక్టర్ తారిఖ్ గారు ఎడిమినిస్టేటర్ నూర్ ఆసుపత్రి కూడ వేదికపై ఉన్నారు. ఆ తదుపరి ఆధ్యక్షుల వారు సామూహిక దుఆను చేయించిరి.

**మొదటి రోజు – మొదటి కార్యక్రమము.**

ప్రారంభోత్సవ కార్యక్రమము తరువాత మొదటి సమావేశము నిర్వహించడం జరిగింది. గౌ॥ తన్వీర్ అహ్మద్ నాసిర్, బదర్ ఉర్దూ వార పత్రిక ఉప సంపాదకులు గారు ఎంతో మధుర స్వరంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ పద్యమును ఆలాపించిరి.

لوگو سنو! کہ زندہ خدا وہ خدا نہیں
جس میں ہمیشہ عادتِ قدرت نما نہیں

ఆ తరువాత మొదటి ఉపన్యాసం, గౌ॥ మౌలాన ముహమ్మద్ కరీమొద్దిన్ షాహిద్ గారు, సదర్ ఖజా బోర్డు, " దైవ ఉనికి నిదర్శనం " (ఇస్లాం ఒక సజీవ దేవున్ని పరిచయం చేస్తుంది) అనే అంశంపై ఉపన్యసించిరి.

వారు బఖర ఆధ్యాయపు 256 వసూక్తి అనగా ఆయతుల్ కుర్సిని పఠించి ఇట్లనిరి. నేడు ప్రపంచములో ఉన్నటు వంటి మతాలన్నింటి ఆధారము దేవుని ఉనికిపైనే ఆధారపడి ఉన్నది. మారుచున్న పరిణామాలకు అనుగుణముగా ధార్మికులలో కూడ దేవుని ఉనికిపై నామ మాత్రముగానే విశ్వాసం గలదు. నేటి ఆధునిక ప్రపంచము, దాని అత్యాధునిక పరికరాలు మానవుని విశ్వాసమును ముక్కలు చెక్కలు చేసినవి. అన్‌కబూత్ ఆధ్యాయపు 70 సూక్తి ప్రకారము, అల్లాహ్ తాలా మార్గములో తమ వంతు పూర్తి స్థాయి ప్రయత్నం చేయువారందరిపై సజీవ దేవుని సజీవ నిదర్శనాలు బహిర్గతమవుతాయి. మరల వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖలీఫాలను ఆధారము చేసుకొని ఇట్లు తెల్పిరి. నేడు దైవ ఉనికి సజీవ నిదర్శనం కేవలం ఇస్లాం ద్వారానే బహిర్గమవుతుంది.

کوئی مذہب نہیں ایسا کہ نشاں دکھلائے
یہ ثمر باغِ محمدؐ سے ہی کھایا ہم نے

ఆ తరువాత వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనంలో బహిర్గతమైన ప్లేగ్ వ్యాధిని గూర్చి వివరముగా తెలియజేసిరి. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం, హజ్రత్ మూసా అలైహిస్సలాం, హజ్రత్ ఈసా అలైహిస్సలాం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా సహాయ సహకారములు లభించిన విధానమును గూర్చి, వారి పట్ల అల్లాహ్ తాలా వ్యవహరించిన వ్యవహారమును గూర్చి, వారు ప్రపంచములో అల్లాహ్ సజీవ ఉనికికి, సజీవ నిదర్శనమును చూపించిన విధానములను గూర్చి కూడ తెలిపినారు. తమ ఉపన్యాసం చివరిలో వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఈ ఉపదేశమును వినిపించిరి. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ఉపదేశించిరి: ఈ సజీవ దైవం యొక్క సందేశాన్ని నేటి కాలపు ఇమాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన దాసున్ని అనుచరణలలో ప్రపంచములో వ్యాపింపజేయు భాగ్యమును అల్లాహ్ తాలా మనందరికి కల్గించుగాకా!. అంతేగాక ప్రపంచీకులకు మీకంటు ఒక సజీవ దైవం ఉన్నాడు, అతడు నేడు కూడ ఆలకించును, నిదర్శనములను చూపించును, కావున అతని వైపు రండి, అతని మార్గము వైపు రమ్ము అనే భావనలను కల్పించాలి. స్వయముగా మనము కూడ ఆ సజీవ దైవంతో అనుబంధమును పెంచుకొనువారము కావలెను. అతని బోధనాను సారం నడుచుకొనుచు, అతని ఆరాధనల హక్కులను చెల్లించు వారలము కావలెను. అతని విశిష్ట లక్షణములను గూర్చిన అవగాహనను కూడ తెలుసుకున్న వారలము కావలెను. అతని బహుమానలకు వారసులము కావలెను. మనము మన సంతానం ఎల్లప్పుడు అన్యారాధనల నుండి దూరంగా ఉండుదుము గాకా!.

ఆ తరువాత మొదటి సమావేశపు రెండవ ఉపన్యాసమును గౌ॥ ముహమ్మద్ ఇనాం ఘోరి నాజిర్ ఆలా ఖాదియాన్ గారు, " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర – ధార్మిక ప్రచార కోణంలో " అనే అంశంపై ఉపన్యసించిరి. వారు అల్ అహ్‌జాబ్ ఆధ్యాయపు 46,47వ సూక్తులను మరియు అల్ మాఇదా ఆధ్యాయపు 68వ సూక్తిని పఠించి, వాటి అనువాదములను కూడ చదివి వినిపించిరి.

వారు తమ ఉపన్యాసము ప్రారంభములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వం గల అరబ్ యొక్క అజ్ఞాన కాలపు స్థితిగతులను గూర్చి వివరిస్తూ, ఆ కాలము, ఎంతో అంధాకారము మార్గభ్రష్టత్వము, అన్యారాధనలతో నిండి ఉన్నదని తెల్పిరి. అటువంటి అంధాకార కాలములో ఒక బాధతాప్త హృదయం తమ జాతి దుర్గుణాలను, భ్రష్టత్వపును చూసి తల్లడిల్లి పోయింది. ఒక ఆత్మ ఆకాశ తేజస్సు కోసం పరితపించింది. ఒక 25 నుండి 30 సంవత్సరాల నవ యువకుడు ఆ బాధలో మునిగి మనశ్శాంతి కోసం మక్కా నుండి మూడు, నాలుగు మైళ్ళ దూరంలో గల అల్ హిరా అనే గుహల సముధాయములోని ఒక గుహను తన దైవంతో తన ఆవేదను విలపించుకునే స్థావరముగా మలుచుకొనెను. క్రమముగా 15 సంవత్సరాల వరకు ఎన్నో రోజులు అక్కడ రాత్రింభవళ్ళు గడుపుచూ దుఆలలో లీనమైపోయేవారు. ఆ నవ యువకుడే మన ప్రియతమ నాయకులు, ఆదర్శకులు, మానవజాతి ఉపకారి, సకల లోకాలకు కరుణమయుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం.

(రాబోవు సంచికలో)

( 12 వ పేజి తరువాత చదువుము)

భోజనం చేసే విభాగంలో ప్రపంచ పలుదేశాల నుండి వచ్చిన వివిధ రంగు,రూపు రేఖలు, పలుజాతులకు చెందిన అతిధులను ఒకే ప్రదేశంలో చూసి చాలా ఆశ్చర్యం కల్గింది. ప్రతి ఒక్కరు పాత పరిచయస్తులవలే కలిసి తిరుగుచున్నారు.వాస్తవానికి వారు వివిధ జాతుల, దేశాల నుండి వచ్చినవారు. ఇలాంటి దృశ్యాన్ని నేను ఎన్నుడూ చూడలేదు, వినలేదు. ఈ వింత అనుభూతిని నేను మాటల్లో చెప్పలేను.

ఏదైనా కార్యక్రమం నిర్వహించుట ఎంత కష్టతరమో రెడ్‌క్రాస్ సేవకురాలిగా నాకు తెలుసు.స్వచ్ఛంద సేవకులు లభించరు.కాని ఇక్కడ వృద్ధులు, పిల్లలు, యువకులు ఆనందంగా సేవలందిస్తున్నారు. వారికి ఒక ఆధ్యాత్మిక తృప్తి లభిస్తుంది.ప్రపంచంలో ఇలాంటి దృశ్యం మరెక్కడ కనిపించదు.

హంగేరీ దేశ ఒక సమూహం హుజూర్ (అ) గారితో 2.20ని॥ల వరకు సమావేశం కొనసాగింది. ఆ తర్వాత వారందరు కలిసి హుజూర్ (అ) గారితో సమూహ చిత్రాన్ని తీసుకున్నారు.

**దక్షిణ కొరియా సమూహంతో హుజూర్ (అ) గారి సమావేశం**

ఆ తరువాత దక్షణ కొరియా నుండి వచ్చిన అతిధి యోంజిన్‌షిన్(Yeongjin shin) హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశ భాగ్యాన్ని పొందారు. ఇతడు వృత్తిరీత్య ఉపాధ్యాయుడు.ఇస్లాం గూర్చి అధ్యయనం చేస్తున్నారు. జల్సా కార్యక్రమాలు మరియు హుజూర్ (అ) గారి ఉపన్యాసాల ద్వారా నేను చాలా నేర్చుకున్నారు. ఇస్లాం గూర్చి నాకు తెలిసింది. నా జ్ఞానం అభివృద్ధి చెందింది. ఇస్లాం ఒక శాంతియుత ధర్మమని తెలిసింది. ఇస్లాంనకు ఉగ్రవాదంతో ఏ సంబంధము లేదు. జల్సా ఏర్పాట్లన్ని చాలా బాగున్నాయి. వర్షం పడినప్పటికీ సేవలందించేవారు చాలా చక్కగా పనులన్ని నిర్వహించారు. ఈ సమావేశం 2.25 ని॥ల వరకు కొనసాగింది. తరువాత హుజూర్ (అ) తో పోటో తీసుకునే భాగ్యాన్ని పొందారు.

**వ్యక్తిగత కుటుంబ సమావేశాలు**

ఈ రోజు నిర్ణయించబడిన కార్యక్రమం ప్రకారముగా సా. 5.15 ని॥లకు వివిధ దేశాల నుండి వచ్చిన జమాత్ సభ్యులతో మరియు కుటుంబాలతో హుజూర్ (అ) గారి సమావేశాలు మొదలైనాయి. నేడు 37 కుటుంబాల 185ప మంది సభ్యులు కాకుండ 31 మంది సభ్యులు వ్యక్తిగత సమావేశాలకు హుజూర్ (అ) గారితో అవకాశం లభించింది. ఇలా మొత్తం 216 మంది సభ్యులు సమావేశ అవకాశాన్ని పొందారు.

హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందిన కుటుంబాలు ఈ 24 దేశాల నుండి రావడం జరిగింది. పాకిస్తాన్, అమెరికా, బర్కీనాఫాసు, నైజీరియా, ఆస్ట్రేలియా, గేంబియా, కెనడా, హెండ్‌వారస్, హేటీ, సౌదీ అరబ్, స్విజర్‌లాండ్ బెల్జియం, ఇండోనేషియా, గానా, బెహరేన్, నార్వే, దుబయ్, ఫిజ్జీ, యుగండా, అబుజేహబే, యుకే, ఇండియా, షార్జా, కలిసిన ప్రతి వ్యక్తి తమ ప్రియతమ నాయకునితో పోటో తీసుకొను భాగ్యాన్ని పొందారు. విధ్యార్థి, విధ్యార్థులకు హుజూర్ (అ) పెన్నులు బహుకరించారు. చిన్న పిల్లలందరికి చాక్లెట్లను ప్రసాదించారు.

ఈ సమావేశ కార్యక్రమం సాయంత్రం 8.45 ని॥ల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ (అ) మసీదు ఫజల్‌లో ప్రవేశించి మగ్రిబ్ మరియు ఇషా నమాజ్‌లు చదివించారు. నమాజ్ తరువాత ప్రియతమ హుజూర్ (అ ) తమ నివాసంలోకి ప్రవేశించారు.

**1 అగస్టు 2017 మంగళవారం రోజున**

నేడు బంగ్లాదేశ్, ఇండోనేషియా, న్యూజిలాండ్, బర్కీనాఫాసు, గోయిటా మాలా,మాస్కో, సీరలోన్,మడ్‌గాస్కర్ లాయిబేరియా, కెమ్‌రోన్, హెన్‌బ్రాస్, మరియు గ్యానా నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందాయి.

**బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధులతో సమావేశం**

సమావేశ కార్యక్రమం 10.30ని॥లకు ప్రారంభమైంది. మొదులు బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందిరి.బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధుల్లో ఆ దేశ అధ్యక్షులు, మరియు ఆ దేశ యువజన సంఘ అధ్యక్షులు, ఆ దేశ విద్యా కార్యదర్శి వున్నారు.

బంగ్లాదేశం ప్రతినిధులు హుజూర్ (అ) సేవలో జామియా అహ్మదియ్య యొక్క నూతన రూపాన్ని సమర్పించి కొన్ని సూచనలు పొందారు. జామియా అహ్మదియ్య బంగ్లాదేశం నూతన బంగ్లా అహ్మద్‌నగర్ ఉత్తర బెంగాల్ లో నిర్మిస్తున్నారు. అన్ని విధాల అందంగా నిర్మించాలని హుజూర్ (అ) సూచించారు.ఆ తరువాత బంగ్లాదేశ అధ్యక్షులు జమాత్ కార్యకలాపాల గూర్చి హుజూర్ (అ) గారితో సలహాలు, సూచనలు పొందారు. యువకులు చురుకుగా వ్యవహరించుటు చర్యలు చేపట్టాలని, యువకులు అన్ని కార్యక్రమాలలో పాల్గొనుటకు ప్రోత్సహించాలని యువజన అధ్యక్షునికి హుజూర్ (అ) సూచించారు.బంగ్లాదేశ ప్రతినిధుల సమావేశం హుజూర్(అ) గారితో 10.45ని వరకు కొనసాగింది.ఆ తరువాత బంగ్లాదేశ ప్రతినిధలందరు హుజూర్ (అ) పోటో తీయించుకున్నారు.

ఇండోనేషియా ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశము

హుజూర్ (అ) మహ్‌మూద్ హాల్ లో ప్రవేశించి ఇండోనేషియా ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సం॥ ఇండోనేషియా నుండి 102 మంది సంఘ సభ్యులు స్త్రీ, పురుషులు జల్సాలో పాల్గొన్నారు.

హుజూర్ (అ) గారు వార్షిక మహాసభల గూర్చి ప్రశ్నించారు.ఇక్కడ వార్షిక మహాసభలలో పాల్గొన్న తర్వాత ఎలా అనిపించింది అన్నారు.దీనికి సమాధానంగా వారు ఇది మేము పాల్గొనే మొదటి సమావేశం.మా విశ్వాసం, ఆధ్యాత్మికత మరింత వృద్ధి చెందాయి.జల్సా కార్యక్రమాలన్ని మా పై మంచి ప్రభావాన్ని చూపాయి.ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నప్పటికీ అన్ని కార్యక్రమాలు నిశ్శబ్దంగా జరిగాయి. ఈ జల్సా మాకు ఒక మరుపురాని దృశ్యం అని వారన్నారు. హుజూర్ (అ) ఇండోనేషియా నుండి వచ్చిన ప్రతినిధుల నుద్దేశించి ఇలా ఉపదేశించారు.జల్సా జరుగు రోజుల్లో మీరు గుడారాలలోల్ల వున్నారు. ఇది మీ గొప్ప త్యాగమని కొనియాడారు.ఇప్పుడు మీరు బైతుల్ ఫుతూహ్ లో వున్నారు. ఈ మాట విని మాకు పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది,మేము చాలా సంతోషంగా వున్నామని వారు అన్నారు.

ఇండోనేషియాకు చెందిన ఒక ఐ.టి ఇంజనీర్ సౌదీ అరబ్ నుండి వచ్చారు. వారు అక్కడి సంఘ సభ్యుల సలాం చేరవేర్చారు. మీరు కుటుంబ సమేతముగా జల్సాకు రావడం జరిగింది మాషాల్లాహ్ అని హుజూర్ (అ) ప్రశంసించారు.

ప్రతినిధులందరు ఒకరి తరువాత మరొకరు తమ పరిచయానిచ్చారు. తరువాత తమ గూర్చి తమ పిల్లల గూర్చి దువా కొరకు హుజూర్ (అ) గారితో విన్నవించారు.ప్రతినిధులందరికి పెన్నులు, పిల్లలకు చాక్లెట్స్ ప్రసాధించారు. తరువాత వారందరు కుటుంబాలతో పోటోలు దిగినారు.

ఇండోనేషియా ప్రతినిధులతో ఈ సమావేశం 11.25 ని॥ల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ (అ) తమ కార్యాలయానికి వెళ్లారు.

**న్యూజీలాండ్ ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశము**

న్యూజీలాండ్ నుండి అక్కడి మావొరి (Maori) తెగకు చెందిన నూతన అహ్మదీ మెతో (Mathew) అబుబాకర్ మరియు వారి సతీమని (Donnalyn Howell) హుజూర్ (అ) గారితో సమావేశ భాగ్యాన్ని పొందారు.తమరు మావొరి తెగకు చెందిన మొదటి అహ్మదీ. అక్టోబర్ 2013లో హుజూర్ న్యూజీలాండ్ ప్రయాణంలో వున్నపుడు మావొరి తెగకు చెందిన రాజు (Tuheitia Paki) హుజూర్ (అ) గారిని తన కేంద్రం (Marae) మరాయి కు స్వాగతించారు. హుజూర్ (అ) గారి గౌరవార్థం స్వాగత సమావేశం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ మావొరి సంతానం న్యూజీలాండ్ యొక్క అతి పురాతన సంతతి.వీరు 13వ శతాబ్దంలో వొసియేనియా (Oceania) యొక్క తూర్పు దేశం పోలినేసియా (Polynesia) నుండి తరలివచ్చి న్యూజిలాండ్ లో స్థిరపడ్డారు. అల్లాహ్ దయ వలన ఈ తెగలో కూడ అహ్మదియ్యత్ స్థాపన జరిగింది.జల్సాలో పాల్గొన్న వీరివురు భార్యభర్తలు అహ్మదీయులు. జల్సాతో చాలా ఉత్సాహాన్ని

పొందారని, జమాత్ క్రమపద్దతితో మేము చాలా ప్రభావితం చెందామని వారు చెప్పారు. మీరు మిమ్మల్ని జమాత్ ప్రచారకులుగా భావించి మీ సంతతి వారికి జమాత్ సందేశాన్ని ఇవ్వమని హుజూర్ (అ) వారికి హితబోధ చేసినారు. వీరివురు భార్యభర్తలు వారికి సంతాన ప్రాప్తి కలుగాలని హుజూర్ (అ) తో దువాకు విన్నవించారు.

నూతన అహ్మదీ మాతిహ్ (Mathew) అబూబకర్ గారి సతీమణి తన అభిప్రాయాలను ఇలా వ్యక్తపరిచారు.జల్సాలో పాల్గొని హుజూర్ (అ) గారి ప్రసంగాలు విన్న తురువాత జిహాద్ అనగా త్యాగం, కరుణ, దయ, ప్రేమ అని తెలిసిందన్నారు.జమాతే అహ్మదియ్య ఈ జిహాద్ ను ఎల్లప్పుడూ కొనసాగిస్తుండాలని నేను దువా చేస్తున్నాను. ఈ జల్సా వలన ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన వివిధ జాతుల ప్రతినిధులతో కలువడానికి అవకాశం లభించిందన్నారు. మన ఈ సత్సంబంధాలను ఇంకా అభివృద్ధి చెందాలని మేము కోరుకుంటున్నాము.ఆలమీ బైత్ (ప్రపంచ ప్రతిజ్ఞ) చాలా ప్రభావితం చేయు దృశ్యం.సభ్యులందరు ముక్తకంఠంతో బైత్ ప్రతిజ్ఞ చేయుచుండిరి.హుజూర్ (అ) శుభములు పొందుచుండిరి.ఈ సమావేశం 11.35ని॥ల వరకు కొనసాగింది. వీరివురు భార్యభర్తలు హుజూర్ (అ) తో ఫోటో దిగు భాగ్యాన్ని పొందారు.

**<u>బర్కీనాఫాసు ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశం</u>**

తరువాత బర్కీనాఫాసు నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశమయ్యారు.బర్కీనాఫాసు నుండి ముగ్గురు వ్యక్తుల బృంధం రావడం జరిగింది. ఇందులో ఒక అతిథి () మానవ హక్కుల సంరక్షణ అధ్యక్షులు వుండెను.వారు ఇలా అన్నారు బర్కీనాఫాసులో గల ప్రాంతాల, కులాల మధ్య ఎలాంటి సమస్యలు తలెత్తరాదని మేము ప్రయత్నింస్తుంటాము. ఇలాంటి సమస్యలు తలెత్తనట్లైతే మీరు విజయాన్ని పొందుతారు, మరియు మీ దేశం అభివృద్ధి చెందుతుందని హుజూర్ (అ) ఉపదేశించారు.నేను హుజూర్ (అ) గారి ప్రసంగం విన్నాను.ఈ ప్రసంగం ఇప్పుడు చాలా అవసరం. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తముగా అశాంతి, వ్యతిరేకతభావం నెలకొని వుంది. ఒకరిపై మరొకరు దాడికి దిగుతున్నారు.వీటన్నింటికి పరిష్కారం హుజూర్ (అ) గారి ప్రసంగంలో గలదు.

హుజూర్ (అ) ఇలా ఉపదేశించారు, మనం ప్రపంచానికి శాంతి సందేశం ఇవ్వాలి.శాంతి స్థాపన కొరకు ప్రయత్నించాలి.ఉగ్రవాదాన్ని, క్రూరత్వాన్ని వ్యతిరేకించాలి.ముఖ్యంగా మానవత్వాన్ని, మానవత్వ విలువలను స్థాపించాలి.ఈ పిలుపునిచ్చునంత వరకు వజయము మనదేనని ఆశించాలి.

హుజూర్ (అ) అతిథులనుద్దేశించి ఇలా అన్నారు.మీరు జల్సాలో మీరు ఏమి చూశారు?మంచి ఆధ్యాత్మిక వాతావరణం, మొత్తం ప్రపంచం నుండి ఇక్కడికి అతిథులు వచ్చారు. సోదరాభావం వుట్టిపడుతుండెను.పరస్పరం అన్నదమ్ముల వలే ఒకరినొకరు సంతోషంగా కలుస్తుండేవారు.దీనితో నేను చాలా ప్రభావితం చెందానని వారన్నారు.మీరు తిరిగి వెళ్ళిన తరువాత జమాత్ ఎలా పనిచేస్తుంది, మానవత్వ విలువలను ఎలా రక్షిస్తుంది, వాటిని అమలు పరుచుటకు నిరంతరం ఎలా కృషి చేస్తుంది అక్కడి ప్రజలకు చెప్పండని హుజూర్ (అ) వారికి హితబోధ చేశారు.

గౌ॥ జుకూ మూరే సాహిబ్ తన అభిప్రాయాన్ని ఇలా వ్యక్తపరిచారు. మీరు నన్ను జల్సాకు ఆహ్వానించినపుడే నాకు ఆశ్చర్యం కల్గింది.నేను మీ జమాత్ సభ్యున్ని కాదు మరియు ముస్లింను కాదు అయినా నన్ను ముస్లిం ఇస్తిమాలో పాల్గొనుటకు ఆహ్వానించారు.ఈ జల్సాలో పాల్గొన్న తరువాత చూసాను జమాత్ రంగు, రూపు, జాతి ఎలాంటి వ్యత్యాసం లేకుండా తన ప్రేమను అందరికి సమానంగా పంచుతుంది.ప్రతి ఒక్కరితో ప్రేమతో వ్యవహరిస్తుంది. అందరిని సమాన దృష్టితో గౌరవిస్తుంది.నేను చాలాసార్లు ధార్మిక నాయకులు ప్రసంగాలు విన్నాను.వారు తమ ధర్మమే సత్యమని భావిస్తారు,ఇతరుల భావాలతో ఆడుకుంటారు. కాని జమాతే అహ్మదియ్య నాయకుల ప్రసంగాలు నేను చాలా శ్రద్ధగా విన్నాను, వారి ప్రసంగాల సారాంశము ప్రపంచములో శాంతిస్థాపన. ప్రపంచవాసులు జమాతే అహ్మదియ్య నాయకుని ప్రసంగాలు శ్రద్ధగా విని ఆచరించినట్లైతే ప్రపంచములో శాంతి స్థాపన జరుగును. ఒకవేళ ప్రపంచ ధార్మిక నాయకులందరు జమాతే అహ్మదియ్య నాయకుని వలే సందేశానిస్తే మనం ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని ఎదిరించగలము.బర్కీనాఫాసు ప్రతినిధులతో ఈ సమావేశం 11.50ని॥ల వరకు కొనసాగింది. తరువాత వారు హుజూర్ (అ) గారితో ఫోటో దిగినారు.

**కోయిటామాలా మరియు కొస్టారీకా ప్రతినిధులతో హుజూర్(అ) సమావేశం**

ఆ తరువాత కోయిటామాలా, కొస్టారీకా ఇద్దరు పార్లమెంటు సభ్యులు మరియు వారితో వచ్చిన విలేకర్లు మరియు కార్యదర్శులు హుజూర్(అ) గారితో సమావేశమయ్యారు.

కోయిటామాలా నుండి అక్కడి జాతీయ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి ఇలియాన కల్లాస్ () ఈ సారి జల్సాలో పాల్గొన్నారు.ఈవిడగారికి కోయిటామాలా జమాత్ తో మంచి సంబంధాలున్నాయి.కోయిటామాలాలో హ్యూమినిటి ఫస్ట్ లో భాగంగా ఒక నాసిర్ వైద్యశాల నిర్మించబడుతుంది. వీరి ద్వారా ఆ దేశ ఉపాధ్యక్షులు కూడా వైద్యశాలను దర్శించారు. ఆ సంధర్భంలో మన వైద్యశాల గూర్చి వార్తలు ప్రచురితమయ్యాయి.

శ్రీమతి లిగియా ఇలీమా ఫల్లెస్ (Mrs Eleama Falles) కొస్టారికా పార్లమెంటు సభ్యురాలు కూడ మన జల్సాలో పాల్గొన్నారు.వారి సలహాదారుడు శ్రీ డొగ్లెస్ మోంటెరా (Mr Dougles Montero) కూడా వారి వెంట వచ్చారు. అంతేగాకుండా కోస్టారికా నుండి ఒక ప్రొఫెసర్ సర్గియె మోయా (Sergio Moya) కూడా జల్సాలో పాల్గొన్నారు. తమరు ఎన్నో గ్రంథాలు రచించారు, ప్రస్తుతం లాతీని అమెరికాలో ఇస్లాం శీర్షికన ఒక గ్రంథము రచిస్తున్నారు.అంతేగాకుండా కోయిటామాలా ప్రముఖ పత్రికా ప్రేన్సా లిబ్రే (Prensa Libre) విలేఖరి ఓస్కార్ ఫెలిపె (Oscar Felipe) కూడ ఈ ప్రతినిధుల బృంధంలో యుండెను.

కోయిటామాలా జాతీయ పార్లమెంటు సభ్యురాలు ఇలియానా కల్లెస్ (Iliena Calles) ఇలా అన్నారు,హుజూర్ (అ) గారు కోయిటామాలాలో హ్యూమినిటి ఫస్ట ఆధ్వర్యంలో ఒక వైద్యశాల నిర్మిస్తున్నారు. ఇందుకు నేను వారికి ధన్యవాదములు తెలుపుచున్నాను. ఈ జల్సాలో పాల్గొని ఇస్లాం అనుభవపూర్వకమైన దృశ్యాలు చూసిన తరువాత ఇస్లాం గూర్చి మా మనస్సులో గల చెడు అభిప్రాయాలు దూరమయ్యాయి. హుజూర్ (అ) ఇలా సెలవిచ్చారు, ముప్పై వేల మంది, ఎక్కడ ఎలాంటి అల్లరి లేదు. అలువైపుల ప్రేమపూర్వక వాతవరణం.ఇంత గొప్ప కార్యక్రమం ఎలాంటి అల్లర్లు లేకుండా మరెక్కడ జరిగివుండదని నేను అనుకుంటున్నాను. ఇస్లాంలో స్త్రీల స్థానం గూర్చి నేను విన్నదానికి ఇక్కడ విరుద్ధ బోధనలు విన్నానని అతిథుడన్నాడు.నేను స్త్రీల విభాగము వైపు వెళ్ళి నన్ను నేను సురక్షితముగా భావించాను. ఇస్లాంలో స్త్రీలకు గల స్థానం మరె ధర్మంలో లేదని నాకు నేడు అర్థమైనది. స్త్రీల విభాగానికి వచ్చినపుడు నాకు చాలా సంతోషం కల్గింది.స్త్రీల విభాగంలో మేము సురక్షితముగా వున్నామని భావించాను.దానికి సమాధానముగా హుజూర్ (అ) స్త్రీలు ప్రతి మైదానంలో ముందడుగు వేయాలి, తన కార్యాలన్ని తాను స్వయముగా నిర్వహించుకోవాలని ఉపదేశించారు.ఆవిడా ఇలా చెప్పారు, యు.కే జల్సా లో పాల్గొనుట నాకు మరిచిపోలేని అనుభూతినిచ్చింది.ఇస్లాం, మరియు జమాతే అహ్మదియ్య గూర్చి నా ఆలోచనల్లో గొప్ప మార్పు వచ్చింది. ప్రసారసాధనాలు ఇస్లాం గూర్చి చెడు రూపాన్ని చిత్రీకరించాయి. ఇస్లాం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుందని తప్పుడు ప్రచారం చేశాయి, కాని మనకు ఈ జల్సాలో ఇస్లాం శాంతియుత బోధనల అనుభవపూర్వకమైన దృశ్యాలు చూశాము.జమాతే అహ్మదియ్య నినాదము “ప్రేమ అందరితో ద్వేషము ఎవరితో లేదు” అను మార్గమే నేడు ప్రపంచశాంతి, సోదరాభావం, న్యాయం స్థాపించగలదు. కొన్ని వేలమంది స్వచ్ఛంద సేవకులు సంతోషంగా ~ సేవలందిస్తున్నారు. వారి ఈ సేవలన్ని “ ” అనే దానికి నిదర్శనం.

(రాబోవు సంచికలో)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 15 Feb 2018 Issue No. 7

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# జల్సా సాలాన ఇంగ్లాండ్ 2017 సందర్భముగా సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి కార్యక్రమాలు.

## జమాఅత్ అహ్మదీయ మానవజాతి అంతటికి ఒక ఉదాహరణ.

“ నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్ధులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది. ” **(హేటి దేశాధ్యక్షుల వారి ప్రతినిధి, జోసెఫ్ పేయిరీ రిచార్డ్ దుప్లాన్ గారు).**

“ జమాఅత్ అహ్మదియ్య యొక్క ఇమాం గారితో భేటి అయిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారనే భావన నాలో కల్గింది. ఇతరుల మనోభావాలను, ఉద్రేకములను తెలుసుకునే ప్రావీణ్యత వారికి కలదనుటలో ఎలాంటి సంశయం లేదు. వారు ఇంత పెద్ద జమాఅత్‌కు నాయకులైనప్పటికి వారిలో వినయం అధికముగా గలదు.” **(బుద్ధ ధర్మపు అనుచరుడు, ఉపాధ్యాయుడు, నరేష్ షక్య గారు.)**

“ ఇస్లాం అహ్మదియ్యత్ ఉన్న తరువాత కూడ ముసల్మానులు ఎందుకు తీవ్రవాదులుగా మారుచున్నారు అనే విషయం నాకు విచిత్రముగా గోచరిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఈ శాంతి సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు అందించవలసిన అవసరం ఎంతైన గలదు. జమాఅత్ అహ్మదియ్య మానవ జాతికే ఒక ఆదర్శం.”

**(తత్వవేత్త, సైకాలజీ ప్రొఫెసర్, డాక్టర్ గోవిందా ఉపాధ్యాయేగారు. )**

“ జల్సా పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిఉన్నవి. సేవలందించే వారికి ఏదో ఒక తెలియని ఆధ్యాత్మిక శక్తి గలదు. దాని ఫలితముగా వారు ఇంతటి భారాన్ని, కష్టాన్ని ఎంతో ఓర్పుతో భరిస్తూ, ఆనందమును అనుభవిస్తూ, తమ విధులను నిర్వహించుటలో దోహదపడుచున్నది. నిశ్చయముగా ఇది ఆధ్యాత్మిక శక్తియే. నేడు జమాఅత్ అహ్మదీయలో కాకుండ మరేక్కడ ఈ దృశ్యం కనిపించదు. హుజూర్ అన్వర్ గారి వైభవమును ఎవరు అంచనా వేయలేరు. హుజూర్ గారితో కరచాలం చేసినచో ఒక ప్రేమ, అభిమానం, ఆత్మస్థైర్యం లభిస్తుంది. హుజూర్ అన్వర్ గారితో భేటి కావడం నేను నమ్మలేని సత్యం. హుజూర్ అన్వర్ ప్రసంగాలు నేటి ప్రపంచ సంక్లిష్ట సమస్యలకు పరిష్కారములు. ”

**(గబర్ థామస్ గారు, ప్రొటెస్ట్ చర్చ్ ఫాస్టరు.)**

**(నివేదిక : అబ్దుల్ మాజిద్ తాహిర్, ఎడిష్నల్ వకీలు త్తబ్షీర్, లండన్.)**

**(జులై 31, 2017. సోమవారం.) 4వ భాగం.**

**హెంగ్రి బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి సమావేశం:**

ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు తమ కార్యలయమునకు తిరిగి వచ్చిరి. నిర్ణయిత కార్యక్రమము ప్రకారము హెంగ్రి దేశ బృంధ సభ్యులు అచట హుజూర్‌గారితో సమావేశమైనారు. హెంగ్రి నుండి ఇద్దరు అతిథులతో కూడిన బృంధం జల్సాలో పాల్గొనుటకు వచ్చింది. వారిలో ఒకరు ప్రొటెస్టెంట్ చర్చ్ యొక్క ఫాదర్ గాబర్ తామస్ (Gabor Tamas ) గారు. రెండవ అతిథి గౌ॥ హెల్గా సోమోజి (Helga somogy). వీరు రెడ్ క్రాస్ సొసైటి డైరెక్టర్ గారి ప్రాతినిధ్యం వహిస్తూ జల్సాలో పాల్గొనిరి.

వారివురి హుజూర్ అన్వర్ గారితో జల్సాను గూర్చి ఎంతో విశ్లేషణాత్మకముగా సంభాషించిరి, అంతేగాకా జల్సా కార్యక్రమాలతో అమితముగా ఆనదించినట్లు కూడ వారు తెలిపారు.

అందుకు హుజూర్ అన్వర్ గారు ఈ ఏర్పాట్లన్ని తాత్కాలికముగా చేసినవి. ఒక మైదానంలో ఒక గ్రామము నివసింప జేయబడినది. జల్సా ముగిసిన కొన్ని రోజుల తరువాత వెళ్ళినట్లైతే అక్కడ కేవలం మైదానమే కనిపించును. మీరు జర్మనీ జల్సాలో పాల్గొన్నట్లైతే అక్కడ ఒక పెద్ద విశాలమైన భవనంలో పూర్తి ఏర్పాట్లు వుంటాయి. ఇక్కడ మాత్రం పూర్తిగా తాత్కాలిక ఏర్పాట్లే చేయబడుతాయి.

ప్రొటెస్టెంట్ చర్చ్ యొక్క ఫాదర్ గాబర్ తామస్ (Gabor Tamas) గారు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తూ ఇలా అన్నారు.నేను క్రైస్తవున్ని మీరు ముస్లింలు , కాని మీతో కలిసినపుడు నాకు విశ్వాసశక్తి లభిస్తుంది.అలాగే నా ఆరోగ్యం కూడా చాలా బాగుంటుంది.ఇక్కడి వాతవరణ మార్పు ప్రభావం జమాత్ యొక్క ఏ వ్యక్తి పై కూడ పడలేదు. అంతేగాక ప్రతి వ్యక్తి మొదటి కంటే రెట్టింపు ఆనందంతో మరియు నూతనోత్సాహంతో, చిరునవ్వు ముఖముతో కలుస్తుండేవారు.ఇది నాకు ఒక విచిత్ర అనుభూతి. జల్సా వాతావరణం చాలా ఆధ్యాత్మికత భావము కల్గి యుండెను. జల్సా నిర్వాహకులలో,సేవకులలో ఏ ఆధ్యాత్మిక శక్తి దాగి వున్నదో గాని వారు ఎల్లప్పుడూ కష్టాన్ని సంతోషంగా స్వీకరిస్తూ, ఆనందదాయకంగా వారు తమ విధులను సరియైన విధముగా నిర్వహించుటకు సిద్ధం చేసేది.ప్రపంచంలో జమాతే అహ్మదియ్య దగ్గర తప్ప ఆధ్యాత్మిక శక్తి మరెక్కడ లభించదు. వారు మరిట్లనిరి, హుజూర్ అయ్యదహుల్లాహు తాలా గారిని కలవడానికి ప్రపంచ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో అతిధులు వచ్చినప్పటికి ప్రతమ ఖలీఫా గారు నన్ను గుర్తుపట్టారు. నేను ప్రియతమ ఖలీఫా గారి గొప్పతనాన్ని అంచనా వేయలేను. ఖలీఫా గారిని కలిసిన తరువాత ప్రేమ, ఆప్యాయతలను పొందడమేగాక ఆధ్యాత్మిక శక్తిని పొందుతాము. హుజూర్ (అ) గారితో సమావేశ సంధర్భం నమ్మలేని అనుభవము.హుజూర్ (అ) గారి ప్రసంగాలు వర్తమాన కాల పరిస్థితులకు పరిష్కార మార్గాలు.

గౌరవ హెల్గా సోమోజి (Helga somogy) గారు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తూ ఇలా అన్నారు. నేను మొదటిసారిగా జమాత్ సభలో పాల్గొన్నాను, పురుషుల విభాగము వైపు వెళ్తూ వేల మంది పురుషుల్లో ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కాని కొన్ని క్షణాల్లో నా ఏకాంతం దూరమైంది, నన్ను తోయడం దూరపుమాట ఏ ఒక్కడి చేయి కూడ నాకు తగలలేదు.నన్ను చాలా గౌరవంగా ఆహ్వానించారు.

**( 10 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz